నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
మంగళవారం 10 జనవరి 2023



యూటీఎఫ్ రాష్ట్ర 5వ మహాసభలను జయప్రదం చేయండి

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ 5వ రంగారెడ్డి జిల్లాలోనీ మన్నెగూడలో జరుగుతున్న మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేష్ రవికుమార్ కోరారు. మహాసభల గోడపత్రికను జిల్లా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ సీఈవో మొగులయ్య యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి కిష్టయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13, 14 తేదీలలో ఈ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు. విద్యాసదస్సు, మహాసభలకు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఇఒ మొగులయ్య, రాష్ట్ర మాజీ కోశాధికారి ఎస్.కిష్టయ్య,జిల్లా కోశాధికారి వీ భాస్కర్ జిల్లా కార్యదర్శులు హేమంత్ కుమార్,సుదర్శన్, అజయ్, కృష్ణయ్య, వివిధ మండలాల నాయకులు జయంతి,శంకర్ నాయక్. శ్రీనివాస్ ఆర్య, కథలయ్య చంద్రయ్య, దశరథం, శేఖర్.తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

రాజాపూర్ : రాజాపూర్ మండలంలోని ముదిరెడ్డిపల్లి గ్రామములో చింతల శ్రీనివాస్(38) అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని యువసేన సభ్యులు బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి గారికి తెలిపారు. ఆయన స్పందించి శ్రీనివాస్ మృతి పట్ల ప్రగాఢ సంతాపం ప్రకటించారు. అనంతరం అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెంటయ్య, ఉపసర్పంచ్ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ రాజు, రాములు, గడుగు శ్రీనివాస్, టంకరీ జంగయ్య, చెన్నవెల్లి నర్సింహులు, శ్రీవాసులు, నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

అభయారణ్యంలో అలజడి

- అభయారణ్యంలో కేంద్ర ప్రభుత్వ రహస్య సర్వేలు
- యూరేనియం తవ్వకాల కోసం అంటూ బోరు బావుల డ్రిల్లింగ్
- అడవిలో నీటి లేవల్ కోసం పరీక్షలు ఎందుకు అంటున్న ప్రతిపక్షాలు





నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమల అటవీ ప్రాంతంలో మళ్లీ యూరేనియం కలకలం రేగింది. అమ్రాబాద్ మండలం బీకే తిర్మలాపూర్ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శనివారం బోరు వేసేందుకు వచ్చిన బోరుబండి వాహనాన్ని గ్రామస్తులు అడ్డుకొని ఆందోళనకు దిగారు.గ్రామ సర్పంచ్ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పాఠశాలలో మహారాష్ట్రకు చెందిన ఓ ప్రైవేటు బోరుబండితో డ్రిల్ చేస్తుండగా గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామంలో వాటర్ లెవల్ టెస్టింగ్ కోస మే ఈ బోర్‌ను వేస్తున్నట్లు ఎంపీడీవో రామ్మోహన్, జిల్లా వాటర్ లెవల్ అధి కారి రమాదేవిలు చెప్పినా గ్రామస్తులు వినలేదు. మంచినీటి కోసం పాఠశాల లో బోరు వేయాలనుకుంటే తమకు ముం దస్తుగా సమాచారం ఎందుకు ఇవ్వ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటర్ లెవల్ టెస్టింగ్ కోసం జిల్లాలో వివిధ చోట్ల బోర్లు వేస్తున్నామని అధికారులు చెప్పినా వారు నమ్మక పోవడంతో కొంత సేపు ఉద్రిక్త వాతావరణం చోటు చేసు కుంది. సాయంత్రం ఆరు గంటల సమ యంలో నల్లమల యురేనియం వ్యతిరేక జేఏసీ నేతలు ఘటనా స్థలానికి చేరుకొని డ్రిల్ చేసిన బోరుబండితోనే తిరిగి డ్రిల్లింగ్ చేసి మట్టిని పూడ్చి వేయించారు. అనంతరం వాహనాన్ని గ్రామం నుంచి పంపించి వేశారు. గతం లో 2011 సంవత్సరంలో కూడా ఈ గ్రామంలో అనుఇంధన పరిశోధన సంస్థ వారు వ్యవసాయ పొలాల్లో డ్రిల్ చేసి మట్టి నమూనాలను, అందులో ఉన్న ఖనిజ నిక్షేపాలను తీసుకుపోయారని గ్రామస్థులు గుర్తు చేశారు. బోరు డ్రిల్లింగ్‌ను అడ్డుకున్న వారిలో తిర్మలాపూర్ గ్రామస్థులతో పాటు, యురేనియం వ్యతిరేక జేఏసీ నాయకులు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.

కేంద్ర ప్రభుత్వ పుట్రలు

పచ్చనీ అటవీ ప్రాంతాన్ని అగ్నిగుండంగా మార్చే చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటుంది. ఎవరికి తెలియకుండా రహస్యంగా యురేనియం తవ్వకాల విషయంలో ఇప్పటికీ తన విధానాన్ని వెనక్కి తీసుకోలేదు. యురేనియం వెలికి తీసే పలు కంపెనీల చర్యలకు అడ్డుకట్ట వేయడం లేదు. యురేనియం వెలికితీయడానికి కేంద్ర ప్రభుత్వం అనుకుంటే నల్లమల అటవీ ప్రాంతం కనుమరుగయ్యే అవకాశాలున్నాయి. వందల సంవత్సరాల నుండి ఇక్కడ ఆదివాసీలు చెంచులు జీవనం సాగిస్తున్నారు. యురేనియం వెలికి తీస్తే ఇక్కడ చెంచులు కాదు చెట్లు కూడా బతకవు. అటవీ ప్రాంతంలో నివసించే వేలాది రకాల వన్యప్రాణుల ప్రాణాలకు ముప్పు తప్పదు. అందుకే ముందస్తుగా చెంచులను ఇక్కడి నుంచి తరిమించే ప్రయత్నాలు ఎప్పటికప్పుడు కొనసాగుతూనే ఉన్నాయి. చెంచుల తరలింపు విషయంలో అనేక ఆందోళన జరుగుతున్నప్పటికీ తాత్కాలికంగా వెనక్కి తగ్గి తిరిగి చెంచులను మైదాన ప్రాంతానికి పంపే కుట్రలు కొనసాగుతూనే ఉన్నాయి. వందల సంవత్సరాల నుండి ఇక్కడ అభయారణ్యంలో పులులు దుప్పులు అడవిప్రాణులతో స్నేహపూర్వకంగా జీవిస్తున్న చెంచుల నుండి అడవి ప్రానులకు ఎలాంటి ముప్పు లేదు. అయినా కేంద్రం పులులకు వన్యప్రాణులకు చెంచులతో ముప్పుందన్న కారణం చూపి ఇక్కడనుండి మైదాన ప్రాంతానికి పంపించే కుట్రలకు తెర లేపారు. 2011లో యూరేనియం తవ్వకాల విషయంలో బోరు బావులు తవ్విన కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇప్పుడు మరోసారి రహస్యంగా బోరుబావులను తవ్వి యురేనియం పరీక్షలు నిర్వహించడం దారుణం.

> అభయారణ్యంలో అలజడి లేని రోజంటూ ఉండదు. అటవీ ప్రాంతంలో ఉన్న వన్యప్రాణులు మొదలుకొని చెంచుల దాకా వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలు అటవీ ప్రాణులకు ముప్పుగా మారింది. రోజుకో రీతిగా వ్యవహరిస్తూ అటవీ ప్రాంతాన్ని కాజేయాలనే కుట్రలకు పాల్పడుతున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో నెలకొన్న ఉద్రిక్త వాతావరణ పరిస్థితులు చూస్తుంటే పచ్చని నల్లమల తో పాటు వన్యప్రాణులు చెంచులకు ప్రమాదం వాటిల్లి అవకాశాలు ఉన్నాయని పలు పార్టీలు ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అడవిలో అలజడి చేస్తే ఊరుకోం

కేంద్ర ప్రభుత్వం సంచులను బయటికి పంపే కుట్రలకు మరోసారి పాల్పడుతున్నారు. చెంచులకు సంబంధిత గ్రామపంచాయతీలకు ఎటువంటి సమాచారం లేకుండా బోరుబావులను ఎలా తవ్వుతారు. యూనియన్ తవ్వకాల్లో భాగంగానే బోరు బావులను తవ్వారు. యురేనియం పేరుతో ఇక్కడి నుండి చెంచులను మైదాన ప్రాంతాలకు తరలిస్తే ఊరుకునేది లేదు. ముఖ్యంగా చెంచులు ప్రజాస్వామిక వాదులు ఈ చర్యలను ఖండించాలి. కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టి అరుదైన చెంచు జాతిని కాపాడాలి.

శంకర్ నాయక్ ,
గిరిజన సంఘం జిల్లా నాయకులు నాగర్ కర్నూల్

పాలమూరులో అమర్ రాజా ఫ్యాక్టరీ వద్దు

- సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్



నవతెలంగాణ - మహబూబ్‌నగర్

పాలమూరులో అమర్ రాజా ఫ్యాక్టరీ వద్దని సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి. సాగర్ అన్నారు. సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సమావేశం సోమవారం సీపీఐ(ఎం) పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో తిరస్కరించిన అమర్ రాజా బ్యాటరీ ఫ్యాక్టరీని దివిటిపల్లిలో ఏర్పాటు చేయాలని ప్రకటించారని, దీనివల్ల కాలుష్యం వెలువడి పంటలు పండవని, వృద్ధులు బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు కాలుష్యం వల్ల ఎదుగుదల ఉండదని, వాయు కాలుష్యం ఏర్పడుతుందని వారు అన్నారు. బ్యాటరీ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయరాదని, రైతులు, ప్రజల తీర్మానం అమలు చేయకపోతే సిపిఎం ఆందోళన చేస్తుందని ఆయన హెచ్చరించారు. సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ మాట్లాడుతూ బ్యాటరీ ఫ్యాక్టరీని ఎదిర, దివిటిపల్లి, సిద్దాయపల్లి, అంబటిపల్లి రైతులు ఏకోన్ముఖంగా వ్యతిరేకిస్తున్నారని వారు తెలిపారు. జిల్లా కలెక్టర్ , మంత్రి ఈ అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలపైన చలో ఢిల్లీ ఏప్రిల్ 5న చేపట్టామన్నారు. జిల్లాలోని ప్రజా సమస్యలపై పోరాడాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇందులో నల్లవెల్లి కురుమూర్తి, చంద్రకాంత్, పద్మ, మోహన్, రాజ్ కుమార్, లక్ష్మయ్య, దీప్లా నాయక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడుతాయి '

మిడ్జిల్ : క్రీడలు శారీరక దృఢత్వానికి దోహదపడుతాయని క్రీడలతో స్నేహభావాలు పెరుగుతాయని నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ జనార్ధన్ రెడ్డి జడ్చర్ల సిఐ జమ్ములప్ప అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఎం పి ఎల్ 13 బిఎస్ఎన్ఎల్ క్రికెట్ టీం ఆధ్వర్యంల లో క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి, బిజెపి జిల్లా నాయకులు రాజేశ్వర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్ మాయతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులందరూ కూడా తనకు నచ్చిన క్రీడారంగాన్ని ఎంచుకొని ప్రతిరోజు సాధన చేస్తే క్రీడా రంగాలలో రాణిస్తారని తెలిపారు క్రీడలతోపాటు చదువులో కూడా రాణించాలని యువకులకు సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడలు నిర్వహించడం ద్వారా కులమత బేధాలు లేకుండా స్నేహభావాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల సంఘం మండల అధ్యక్షులు సుదర్శన్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి,. టిఆర్ఎస్వి జడ్చర్ల నియోజకవర్గం ఇన్చార్జి మామిడి భాస్కర్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి, ఉమ్మడి మండల్ టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గిరి నాయక్,. ఉర్కొండ తెరాస పార్టీ మండల అధ్యక్షులు వీరారెడ్డి, చంద్రకాంత్ ఉస్మాను ,జాంగిర్ క్రికెట్ నిర్వాహకులు నిస్సార్, క్రాంతి కుమార్, వరుణ్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌స్పైపర్ మానక్ ప్రదర్శన-2023లో పాల్గొన్న డైట్ చాత్రాపాధ్యాయులు

మహబూబ్‌నగర ప్రాంతీయ ప్రతినిధి : మహబూబ్‌నగర్ డైట్ శిక్షణ కళాశాల విద్యార్థులు రైల్వే ప్రమాదాల నివారణకై అరుద్మైన పరిష్కారాన్ని కనుగొని నిర్మల్ జిల్లా కేంద్రములో జనవరి 1 నుండి నుండి జనవరి 11 వరకు జరుగుచున్న 50 వ రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక మరియు ఇన్‌స్పైపర్ మానక్ ప్రదర్శన -2023 లో చోటు దక్కించుకొని ప్రదర్శన ఇస్తూ మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ డైట్ శిక్షణ సంస్థ ఖ్యాతిని చాటుతున్నారని ప్రధానాచార్యులు డాక్టర్ మేరాజుల్లాఖాన్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ " ట్రాన్స్‌పోర్ట్ ఇన్నోవేషన్ థీమ్"లో రైల్వే గేట్ వద్ద ప్రమాదాల నివారణకు సెన్సార్ ద్వారా ఆటోమేటిక్‌గా గేట్ మూసుకొని రైల్ వెళ్ళిన తరువాత తిరిగి తెరుచుకునే విధానం ద్వార ప్రమాదాలను నివారించే పద్ధతిని రాష్ట్ర స్థాయి ప్రదర్శన లో థీమ్ గా ప్రదర్శిస్తున్నాము అని తెలిపారు.థీమ్ అంశంను చాత్రోపాధ్యాయులు కుమారి బి. లావణ్య, వి. రేణుక, మరియు వెంకటేష్ లు ద్వారా ప్రదర్శించ్నైనది అని తెలిపారు. వీరికి ఎస్కార్ట్ గైడ్ గా కే. రామ కృష్ణ రావు వ్యవహరిస్తున్నారని తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు పర్యవేక్షణలో ప్రధానాచార్యులు మరియు లెక్చరర్ డాక్టర్ షేక్ లియాకాత్ అలిలు, విద్యార్థులకు మార్గదర్శనం చేశారని తెలిపారు.

' అక్రమ అరెస్టులు ఉద్యమాలను ఆపలేరు '

మహబూబ్ నగర్ : రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు కలిసి అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషనుకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం నిర్వహిస్తామని తెలిపారు. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు అవకతవకలు వలన ఇబ్బంది పడుతున్న పోలీస్ అభ్యర్థుల సమస్యల పరిష్కారంకోసం జరిగే ప్రగతి భవన్ ముట్టడి వెళ్తున్న వారిని పోలీసులు అక్రమంగా అరెస్టులు చేసి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ కి తరలిం చారని ఎస్ఎఫ్ఐ. జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. రన్నింగ్ కు సంబంధించి 800 మీటర్ల నుండి 1600 వరకు పెంచడం ఇలాంటి అనేక అవకతవ నిర్ణయాలు చేయడంతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. అదేవిధంగా రన్నింగ్ లో అర్హత సాధిం చిన వారందరికీ మెయిన్స్ లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులను ఏకం చేస్తూ పెద్ద ఎత్తున ఉద్యమం చేయడానికి సిద్దంగా ఉంటామని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీనాథ్, నరహరి,రాము, బాలకృష్ణ,మణికుమార్ ఉన్నారు.

కొనసాగుతున్న ఎంసెట్ శిక్షణ తరగతులు.,

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఎంసెట్ పరీక్ష నిమిత్తం శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి.ఎస్. రాజేశ్వర రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. పట్టణం లోనీ ప్రభుత్వ జూనియర్ కళాశాలందు రాష్ట్ర ఇంటర్మీడియట్ అధికారుల సూచన ప్రకారం ప్రతిరోజు ఒక సబ్జెక్టు చొప్పున ఎంసెట్ ప్రైవేట్ కళాశాలలకు దీటుగా శిక్షణ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారుట్టే కార్యక్రమంలో ప్రిన్సిపల్, శిక్షకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రౌన్ గార్డెన్ సోమవారం రాష్ట్ర ఎక్సైజ్ శాఖమంత్రి శ్రీనివాస్ గౌడ్ గారి చేతుల మీదుగా మహమ్మదాబాద్ మండల కేంద్రంలోని ఉన్న ఏటిఆర్ ఉన్నత పాఠశాల నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ. ఎల్లప్పుడూ ప్రైవేట్ పాఠశాలలకు తెలంగాణ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని .అదేవిధంగా ప్రైవేట్ పాఠశాలలు విద్యాభివృద్ధికి పాటుపడాలని మహబూబ్నగర్ జిల్లా ఖ్యాతిని నలుమూలల వ్యాపింప చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్ ,ప్రైవేట్ పాఠశాల జిల్లా అధ్యక్షులు ఎన్ ప్రభాకర్,మున్సిపల్ చైర్మన్ కోరమోని నరసింహులు, టీసీ మేధావుల సంఘం అధ్యక్షులు పాండురంగం, టీసీ మేధావుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ సరోడే, ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్ర జీ, ఏటిఆర్ ఉన్నత పాఠశాల ప్రిన్సిపల్ మరియు కరస్పాండెంట్ అంజిరెడ్డి.ట్రస్మా పట్టణ అధ్యక్షురాలు మాధవి, కోశాధికారి రూపవతి, ట్రస్మా సభ్యులు మల్లికార్జున్, అత్తర్ బేగం, అతహర్, సాహెబ్ హుస్సేన్, జీజీ రాణి, హరినాథ్ గౌడ్, సురేందర్ గౌడ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు గిరిజననాయకుల కృతజ్ఞతలు

జడ్చర్ల : మండల పరిధిలోని ఎక్కువ పల్లి గ్రామం నుంచి నెలబండ తండా, వాయల గడ్డ తండాకు బీటీ రోడ్డు, సీసీ రోడ్డు వేయించినందుకు ఆయా గ్రామాల గిరిజన నాయకులు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డిని సోమవారం కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుంచి పెద్దదిరాళ్ల ఎక్కువైపల్లి చుట్టుపక్కల గ్రామాల తండాలో రోడ్ల సమస్య ఉండేదని తెలంగాణ ప్రభుత్వ ఏర్పడ్డాక మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చొరవ తీసుకొని రోడ్లు వేయించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆరెస్ నాయకులు లక్ష్మీ శంకర్ నాయక్, భోజ్యశ్రీను నాయక్,చంద్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు

'ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు '

మహబూబ్ నగర్ : జిల్లా వ్యాప్తంగా వాహనదారులు ట్రాఫిక్కు నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ఉల్లంఘన లో భాగంగా డ్రంక్, డ్రైవ్ నిర్వహించగా ఒక నేరస్తుడి కి పది రోజులు జైలు శిక్ష మరియు 20000 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని వారు తెలిపారు. ట్రాఫిక్ ఉల్లంఘన చేసిన వారికీ కఠినంగా చర్యలు తీసుకుంటాం అని మరియు శిక్షలు కూడా పడుతాయని చెప్పారు యువత చేడుదోవ పడకుండా ఇలాంటి కఠినమైన నిర్ణయాలు తీసుకుంటున్నామని, అలాగే తల్లిదండ్రులు మైనర్ లకి వాహనాలు ఇవ్వకూడదని సూచించారు.

పెన్షన్ దారులకు ఒకటో తేదీన జీతాలివ్వాలి

నారాయణపేట టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షన్ దారులకు 10వ తేదీ వరకు కూడా జీతాలు ఇవ్వలేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొందని టిడిపి ఫైవ్ మెన్ కమిటీ సభ్యులు వినయ మిత్ర యాదవ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మాటలు కోటలు దాటిన చేతలు మాత్రం గడప దాటడం లేదని అన్నారు. గతంలో ఏ ప్రభుత్వంలో అయిననూ ఉద్యోగస్తుల పెన్షనర్ల జీతాలు ఒకటో తేదీ వరకు చెల్లించారని ప్రస్తుతం కెసిఆర్ పాలనలో జీతాల కోసం ఎదురు చూడవలసి వస్తుందని అన్నారు. కెసిఆర్ మాటలు నేటి మూటలుగా మిగులుతున్నాయని ఎదవ చేశారు. ధనిక రాష్ట్రం అంటూ బంగారు రాష్ట్రం అంటూ ప్రగల్ బాలు పలుకుతున్న నీవు రాష్ట్రాన్ని అప్లోమాయంగా తయారు చేస్తున్నామని అన్నారు. రాబోవు రోజులలో ప్రజలు కేసీఆర్ కృతజ్ఞత గుణపాఠం చెబుతారని హితవు పలికారు. ఇకనైనా రాష్ట్ర మంత్రి కేసీఆర్ పెన్షనర్లకు ఉద్యోగస్తులకు ఒకటో తేదీ వరకు వారి జీతాలు చెల్లించాలని కోరారు.

నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

గండీడ్ : మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి 30 మంది లబ్ధిదారులకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను మంగళవారం మండల ప్రజా పరిషత్ ఆవరణలో 10 గంటలకు పంపిణీ చేయనున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పెంట్యా నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల జడ్పిటిసి నాచారం శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ మాధవి రాజ్ కుమార్ రెడ్డి, వైస్ ఎంపీపీ, ఈశ్వరయ్య గౌడ్ ప్రజా ప్రతినిధులు లబ్ధిదారులు హాజరుకావాలని కోరారు.

ప్రపంచంలోనే అతిపెద్ద కంటి పరీక్ష కార్యక్రమం కంటి వెలుగు

- మంత్రి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : ఒకేసారి పెద్ద మొత్తంలో కంటి పరీక్షలు నిర్వహించే కార్యక్రమం ప్రపంచంలో ఇప్పటివరకు ఏ ఒక్కరు చేపట్టలేదని, అది తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వం నిర్వహిస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు ,సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ నెల 18 నుండి నిర్వహించనున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంపై సోమవారం నూతన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో నిర్వహించిన కంటి వెలుగు కార్యక్రమంలోని లోటు పాట్లను సవరించుకొని ఈ విడత కార్యక్రమాన్ని నూటికి నూరు శాతం విజయవంతం చేయాలని చెప్పారు. జిల్లాలో నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమానికి 40,000 రీడింగ్ అద్దాలు ముందుగానే జిల్లాకు వచ్చాయని, వీటితోపాటు, ప్రిస్క్రిప్షన్ అద్దాలు, క్యాటరాక్ట్ ఆపరేషన్ అవసరమయ్యే వారికి కాటరాక్ట్ ఆపరేషన్లు కూడా చేస్తామని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా గ్రామాలు, మున్సిపల్ వార్డులలో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసి కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన ఆదేశించారు. పేద ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్తు ,ప్రతిరోజు మిషన్ భగీరథ తాగునీటి సరఫరా, రైతుబంధు, దళిత బంధు వంటి ఎన్నో అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నదని, అలాగే ఏ ఒక్కరు అంధత్వంతో బాధపడకూడదన్న ఉద్దేశంతో అతిపెద్ద కార్యక్రమం కంటి వెలుగును చేపట్టినట్లు అయిన వెల్లడించారు.18 లోగా పూర్తి చేయాలని ఆయా గ్రామాలలో సర్పంచ్లతో ఎవరెవరు దృష్టిలోపంతో బాధపడుతున్న వివరాలు తీసుకొని అందరూ కవర్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమా వేశంలో జిల్లా పరిషత్ చైర్మన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వెంకట్రావు ప్రసంగించారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి, గిరిజన కార్పొ రేషన్ చైర్మన్ వాల్యా నాయక్, డి సిసీబీ అధ్యక్ష్యులు నిజాం పాషా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, మున్సిపల్ చైర్మన్లు కే.సీ నరసింహులు, బసవరాజు గౌడ్, దోరేపల్లి లక్ష్మి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రాంత వాసులు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాం

మహబూబ్ నగర్ : పట్టణంలో అత్యంత వెనుకబడిన వీరన్నపేట కు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు బైపాస్ రహదారి రాకతో గుర్తింపు వచ్చిందని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతి సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన వీరన్న పేట ప్రాంతంలో సుమారు 74.10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పనుల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని, ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు పనుల నాణ్యతను పరిశీలించారని, త్వరగా పనులు పూర్తయ్యేలా చూడాలని కోరారు. 2014 కు పూర్వం వీరన్నపేట ఏరియాలో ఎలాంటి వసతులు ఉండేవి కాదని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత మహబూబ్ నగర్ పట్టణాన్ని నాలువైపులా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగానే వీరన్న పేటలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం తో పాటు బైపాస్ రహదారిని తీసుకొచ్చామని, దీనివల్ల వీరన్నపేట కు ప్రాధాన్యం పెరిగిందన్నారు. వీరన్న పేట ప్రాంతం నుండి హైదరాబాద్ వెళ్లేందుకు కేవలం గంటలో వెళ్ళవచ్చు అని, గతంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలు ఇప్పుడు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు .ఈ ప్రాంతంలో పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చామని, ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉంటే స్థలం ఉన్నట్లయితే ముఖ్యంగా ఇండ్లు పడిపోయిన వారికి ప్రాధాన్యతనిస్తూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.మున్సిపాలిటీ లో సుమారు 19 వేల పెన్షన్లను ఇస్తున్నామని,వీరన్న పేట పరిధిలో కూడా పెన్షన్లు ఇస్తున్నామని తెలిపారు. అన్ని వైపులా పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని మంత్రి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కే.సీ నరసింహులు, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, మున్సిపల్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, ఆయా వార్డు కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలి

- జిల్లా కలెక్టర్ ఎస్ .వెంకటరావు



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ప్రజావాణిలో ఫిర్యాదులపై జిల్లా స్థాయి అధికారులందరూ ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన నూతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. 96 మంది ఫిర్యాదులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ఎప్పటికప్పుడే పరిష్కారం అయ్యేలా చూడాలని అన్నారు .ముఖ్యంగా పిర్యాదుదారులు ఎంతో నమ్మకంతో వారి దరఖాస్తులను సమస్యల పరిష్కారానికి ప్రజావాణి లో సమర్పిస్తున్నారని, అందువలన ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే వారికి లాభం కలుగుతుందని తెలిపారు. వ్యక్తిగత సమస్యలతో పాటు, భూ సంబంధిత సమస్యలు, ఉద్యోగం, ఉపాధికి సంబంధించినవి ఎక్కువగా వచ్చాయని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, రెవెన్యూ కలెక్టర్ కె. సీతారామారావు, ఆర్డీవో అనిల్ కుమార్, స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీ ,ఇతర జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

మండలంలో ఓటర్లు 37,701.

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని మొత్తం ఓటర్లు 27,701 గా ఉన్నారని మండల తాసిల్దార్ సింధుజ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో మొత్తం 35 పోలింగ్ కేంద్రాలకు గాను మహిళలు 13,803, పురుషులు,13,898 మొత్తంగా 27,701గా జనవరి 5 ,2023 న రాష్ట్ర ఎన్నికల సంఘం ఓటర్ జాబితా విడుదల చేసిందని ఆమె పేర్కొన్నారు.

మూడో ప్రత్యామ్నాయం జనసేన పార్టీ

- వంగ లక్ష్మణ్ గౌడ్ జనసేన పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రెండు తెలుగు రాష్ట్రాలలో జనసేన పార్టీ నిలవడం ఖాయమని రాష్ట్ర ప్రభుత్వ ఏర్పాటు లో జనసేన కీలకం కానున్నదని ఆ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు వంగ లక్ష్మణ్ గౌడ్ అన్నారు. తెలకపల్లి లో మొదటి విడత పవనన్న పార్టీని బలోపేతం చేసేందుకు సోమవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామాలు సమస్యలతో విలవిలలాడుతుంటే అధికార పార్టీ నాయకులు మాత్రం ప్రతిపక్షాలపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామాల్లో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా వెలుగులోకి వస్తున్న సమస్యలు చూస్తుంటే బంగారు తెలంగాణ చేస్తామన్న పాలకుల మాటలు వట్టి బూటకమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో ఒకటైన పింఛన్లు రెండు నెలలకోసారి రావడం దారుణం అన్నారు. వచ్చిన పింఛన్లలో నెలకు 300 దళారులు తీసుకోవడం దారుణం అన్నారు. రైతుబంధు ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులకు ధరణి లో సుగులు తెలవడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికీ వేలాది మందికి ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములు పట్టాలు కాకపోవడంతో రైతుబంధు రావడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ధరణిలో సరియైన ఆప్షన్స్ లేకపోవడం వల్ల సొంత భూములు ఉండి కూడా పట్టాలకు నోచుకోకపోవడం ప్రభుత్వ వైఫల్యమే నన్నారు. రెండు పడకల గదులు నిర్మిస్తామంటున్న పాలకులు ఆచరణలో పూర్తిగా విఫలం చెందారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ కాలములో నిర్మించిన ఇండ్లు తప్ప ఇప్పటికీ పూర్తిస్థాయిలో సొంత ఇండ్లను నిర్మించడం లేదన్నారు.30 నెలల్లో పూర్తి చేయాల్సిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పూర్తి చేయకుండా 13 నెలలు ఆలస్యంగా ప్రారంభించిన కాలేశ్వరం పూర్తి చేయడం ఎలా సాధ్యమైందని ఆయన ప్రశ్నించారు. సాగునీరును ప్రతి గుంటకు అందిస్తామన్న పాలకులు బిజినపల్లి ప్రాంత భూములకు మార్కండేయ లిఫ్టు ద్వారా సాగునీరు అందిస్తామని చెప్పిన హామీలు నీటి మూటలుగా మిగిలి పోయాయని ఆయన అన్నారు.పరిపాలన పారదర్శకంగా లేకపోతే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వాన్ని ఎండగట్టే అవకాశం ఉందన్నారు. ల్యాండ్ మైన్ సాండ్ మద్యం మట్టి అమ్మకాలలో కోట్లు ధరించిన నాయకులకు త్వరలోనే బంగపాటు తప్పదు అన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు గోపాస్ రమేష్ కురుమయ్యతో రాజేష్ సాయి రవీందర్ వంశీచంద్రెడ్డి సూర్య లింగం పాల్గొన్నారు.



మర్రికుంట ప్లాట్ల బాధితులను ఆదుకోవాలి : సీపీఐ(ఎం)

వనపర్తి : వనపర్తిజిల్లా కేంద్రంలోని మర్రికుంటను రాష్ట్ర ప్రభుత్వం మినీ ట్యాంక్ బండ్ నిర్మాణంలో భాగంగా మరికుంట కింది భాగంలో ఉన్న ప్లాట్లు పోవడం జరుగుతుందని తెలిసి సిపిఎం జిల్లా బృందం బాధితులను, ప్లాట్లను సోమవారం పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బర్ మాట్లాడుతూ మరికుంట లోని సర్వేనెంబర్ 110లో 6 ఎకరాల 20 గుంటలు సికం భూమి ఉందన్నారు. 171, 172, 174 సర్వే నెంబర్లలో 17 ఎకరాలపైగా పట్టా భూములో ప్లాట్లు వేయడం ద్వారా, నిరుపేద రైతులు, మధ్యతరగతి కుటుంబాలు వందలాది ప్లాట్లు కొనుగోలు చేశారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి బాల్ రెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి పరమేశ్వర చారి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, సిపిఎం నాయకులు రమేష్, జి వెంకటయ్య, కాశన్న బాధితులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి కాలేజీ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిఎస్పీకి ఫిర్యాదు.

ధరూర్ : గద్వాల తమ కుమారుడి ఆత్మహత్యకు కారణమైన గద్వాల కృష్ణవేణి జూనియర్ కళాశాల యజమాన్యం కరస్పాండెంట్ రమేష్, సూపరింటెండెంట్ రాజశేఖర్, లెక్చరర్ జిలాని ఒత్తిడి కారణంతో గత నెల 15వ తేదీన ధరూర్ మండలం గార్లపాడు గ్రామానికి చెందిన విద్యార్థి వెంకటేష్ ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. అప్పటినుండి ఇప్పటివరకు తమకుమారుడు ఆత్మ హత్యకు కారణమైన కృష్ణవేణి కాలేజీ సిబ్బందిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఇప్పటికైనా స్పందించి కళాశాలను రద్దుచేసి కళాశాల యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకొని అరెస్టుచేసి తమకు న్యాయం చేయాలని గద్వాల డిఎస్పి రంగస్వామి కి వెంకటేష్ తల్లిదండ్రులు మల్లేష్ గోవిందమ్మ వినతి పత్రం అందజేశారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక సిద్ధం చేయండి

నవ తెలంగాణ వనపర్తి

గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామాల అభివృద్ధికి 2023 - 24 సంవత్సరానికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. సోమవారం వనపర్తి ఎంపీడీవో సమావేశ మందిరంలో 2023 - 24 కు సంబంధించిన గ్రామ పంచాయతీ ప్రణాళిక ఏర్పాటుపై ఎంపీడీవో, ఎంపీవో, కంప్యూటర్ ఆపరేటర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ లో కొత్తకోట మున్సిపాలిటీ రాష్ట్ర స్థాయిలో గుర్తింపు రావడం పట్ల అభినందించారు. నేటి సరఫరాలో ఇంటింటికి ఫంక్షనల్ కులాయి సౌలభ్యం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వ్యవసాయ ఇతర అవసరాలకు నీటి లభ్యత చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఏ అధికారి నరసింహులు, డిపిఓ సురేష్ కుమార్, ఎంపీడీవోలు, ఎంపీఓలు పాల్గొన్నారు.

ఆపరేషన్ స్మైల్ పై అవగాహన : కలెక్టర్

వనపర్తి : బాల్య వివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం "ఆపరేషన్ స్మైల్."పేరుతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్లు జిల్లా అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ సూచించారు. సోమవారం ఐ.డి. ఓ.సి. సమావేశ మందిరంలో "ఆపరేషన్ స్మైల్" కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టేందుకు జనవరి 1వ తేది నుండి నెల రోజుల పాటు "ఆపరేషన్ స్మైల్" పేరుతో ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి ఒక్కరూ ఇందుకు కృషి చేయాలని ఆయన అన్నారు. అమ్మాయిలకు 18 సం.లు, అబ్బాయిలకు 21 సం.లు కంటే తక్కువగా వయస్సు కలిగి వున్న వారికి వివాహం చేసినట్లయితే అది చట్ట రీత్యా నేరమని, బాల్య వివాహ నిషేధ చట్టం -2006, లైంగిక నేరాల నుండి బాలల రక్షణ చట్టం - 2012 ద్వారా వారి తల్లి దండ్రులు, సంరక్షకులకు 10 సం.ల జైలు శిక్షకు అర్హులు అవుతారని, లక్ష రూపాయల జరిమానా విధించ బడవచ్చునని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారిని పుష్పలత మాట్లాడుతూ "ఆపరేషన్ స్మైల్" కార్యక్రమంలో 7 శాఖలు సమన్వయంతో ప్రజల్లో అవగాహన కల్పించటం జరుగుతుందని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్, పోలీస్, రెవెన్యూ శాఖ, చైల్డ్ లైన్, సి.డి.పి. ఓ, బాలల సంరక్షణ అధికారి, సి.డబ్ల్యు.సి. శాఖలు పని చేస్తున్నట్లు ఆమె సూచించారు. బాల్య వివాహాలు రద్దు చేసేందుకు అధికారులకు సమాచారం అందించటం, బాల్య వివాహాల లో పాల్గొనకుండా వుండాలని, పిల్లల్లో విద్య నైపుణ్యాలు వృద్ధి చేయటం, పిల్లల ద్వారా తల్లి దండ్రులకు సలహాలు అందించటం ద్వారా అరికట్టే వచ్చునని ఆమె అన్నారు. బాల్య వివాహాలు చేసినట్లయితే పిల్లల తల్లి దండ్రులు, సంరక్షకులు శిక్షకు అర్హులు అవుతారని, వారితో పాటుగా వరుడు, పూజారి, మధ్యవర్తులు, పెళ్లి పెద్దలు, బాల్య వివాహాలకు సహకరించిన, పాల్గొన్న వారందరూ శిక్షకు అర్హులు అవుతారని ఆమె తెలిపారు. బాలలకు అద్దైన ఆపద వచ్చినప్పుడు టోల్ ఫ్రీ (1098) నెంబర్ కు, మహిళలకు (181) హెల్ప్ లైన్ కు కాల్ చేసి తమ సమాచారం అందించాలని ఆమె సూచించారు. అనంతరం ఆపరేషన్ స్మైల్ "బాల్య వివాహం అంటే బాలల వేధింపే" గోడ పత్రికను జిల్లా అధికారులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని పుష్పలత, సి.డబ్ల్యు.సి, అలి వేలమ్మ సి.డి.పి.ఓ, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు, జిల్లా అధికారులు, సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోండి

నవతెలంగాణ - వనపర్తి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ . శ్రీను అవినీతి అక్రమాల కు పాల్పడ్డారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గతంలో 2021 డిసెంబర్లో కళాశాలకు సంబంధించిన అన్ని విభాగాలలో అసైన్మెంట్ పేపర్లో ఇంటర్నల్ ఎగ్జామ్ పేపర్లు రికార్డు పుస్తకాలు ఎగ్జామ్ రికార్డులు న్యూస్ పేపర్లు మొత్తం విక్రయించారని, విక్రయించగా వచ్చిన 25 వేల రూపాయలను బ్యాంకు అకౌంట్లో జమ చేయలేదని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతుందని, ఆ సెంటర్ కోఆర్డినేటర్ గా పనిచేసిన డాక్టర్ ఏ చందోజీ రావు 2021 అక్టోబర్లో జి డి సి మహేశ్వరం హైదరాబాద్కు ఓడి పై వెళ్లారన్నారు. అప్పటినుంచి ఇన్చార్జి కోఆర్డినేటర్ గా వ్యవహరించిన శ్రీను నిబంధనలకు విరుద్ధంగా చెందోజీ రావు సంతకాలు చేశారన్నారు. 2022 ఆగస్టులో గెస్ట్ ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్లో పి హెచ్ డి ఉన్న వ్యక్తికి పోస్టు ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా తన భార్యకు కేటాయింపు చేశారని పేర్కొన్నారు. 2021 డిసెంబర్ 2022 జనవరి నెలలో పనిచేసిన గెస్ట్ ఫ్యాకల్టీలకు సగం జీతాలు మాత్రమే చెల్లించా రని ఆరోపించారు. మంత్రిని కలిసిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, జిల్లా నాయకులు ఎం పరమేశ్వర చారి ఉన్నారు.

గోపాల్‌కు ఘన నివాళి

నవ తెలంగాణ- పెబ్బేరు

మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ గోపాల్ భౌతిక దేహానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డిలో పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. గ్రామంలో మంచి వ్యక్తిని ప్రజలు కోల్పోయారని గ్రామాభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకొని ప్రజలతో మంచి వ్యక్తిగా గోపాల్ పేరు పొందారున్నారు. గోపాల్ మృతి చెందడంతో గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున బోరున విలపించారు. అంతిమయాత్రలో ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజేఆర్ ఫౌండేషన్ ఔదార్యం..

నవతెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని గుంటిపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలకు 45 వేల రూపాయల విలువచేసే స్మార్ట్ టీవీ ని విజే ఆర్ ఫౌండేషన్ అధినేత వర్కటం జగన్నాథరెడ్డి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విజేఆర్ ఫౌండేషన్ ఎల్లప్పుడు పేద విద్యార్థుల కోసం అండగా ఉంటుందని ,నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమాశంకర్ ,గ్రామస్తులు రామచంద్రయ్య మాసన్న ,జి. రాములు ,పాఠశాల చైర్మన్ కే. రాము ,నర్సింలు బాలు ,మన్యం, వాలంటీర్లు అనిల్ స్వరాజ్, మోహన్, రాములు, సాయిలు, విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ - కొత్తకోట

కొత్తకోట మున్సి పాలిటీ కేంద్రంలోని 14వ వార్డుకు చెందిన మున్సిపల్ శానిటేషన్ ఉద్యోగి జనంపల్లి శ్యామ్ అకస్మాత్తుగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్,మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లుతో పాటు మున్సిపల్ వైస్ చైర్మన్ బీసం జయమ్మ,ఆ వార్డు కౌన్సిలర్ పద్మ అయ్యన్నలు పార్థివ దేహానికి పూలమాల సమర్పించి ఘన నివాళి అర్పించారు.అదేవిధంగా మున్సిపల్ ఉద్యోగి జనంపల్లి శ్యామ్ అంతక్రియల నిమిత్తం మున్సిపల్ చైర్మన్ పొగాకు సుఖేషినీ విశ్వేశ్వర్ మృతుని సతీమణికి పదివేల ఆర్థిక సహాయం చేశారు.అలాగే తోటి ఉద్యోగి మృతి చెందడంతో మున్సిపల్ కార్మికులు కలిసి 13500 రూపాయలు ఆర్థికసాయం చేశారు. అలాగే కౌన్సిలర్ చీర్ల నాగన్న 5వేలు, జేఎస్ఆ ర్ ఫౌండేషన్ ద్వారా శవపేటికకు 2500 లు సాయం చేశారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ కూడా బాధిత కుటుంబానికి ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, దళిత పరిరక్షణ సమితి అధ్యక్షులు,సామాజిక కార్యకర్త ఎస్ఆర్ ప్రేమయ్య, అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, పల్లెపాగు ప్రశాంత్, బోయెజ్, మున్సిపల్ కౌన్సిలర్లు రామ్మోహన్ రెడ్డి,మహేశ్వరి రాములు యాదవ్,కొండారెడ్డి, చింతలపల్లి సంధ్యా రవీందర్ రెడ్డి,ఖాజ మైనోద్దీన్,కో ఆప్షన్ సభ్యులు జేఎం మిషేక్,వసీం ఖాన్,పట్టణ మహిళా అధ్యక్షురాలు భీమా ప్రసన్న లక్ష్మీ బంగారయ్య,మాజి వార్డు సభ్యులు సుభాష్,బిఆర్ఎస్ నేతలు మహేష్,జేమ్స్ కళ్యాణ్,నవీన్,షకీల్ ఉన్నారు.

స్కీమ్ వర్కర్ల ప్రైవేటీకరణను ఆపాలి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయలక్ష్మి



నవతెలంగాణ వనపర్తి : స్కీమ్ వర్కర్ల ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం ఆపాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి జయలక్ష్మి డిమాండ్ చేశారు.

శుక్రవారం చేపట్టిన దేశవ్యాప్త స్కీమ్ వర్కర్ల నిరసనలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. పాల కేంద్రం దగ్గర సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం. రాజు అధ్యక్షతన సభ కొనసాగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. జయలక్ష్మి పాల్గొని ప్రసంగించారు. స్కీముల ప్రైవేటీకరణ ఆపాలని, స్కీములకు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, స్కీం వర్కర్స్ ను కార్మికులుగా గుర్తించాలని, కనీస వేతనం 26,000 చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 సంవత్సరాలవుతుందన్నారు. ఈ కాలంలో స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఒకవైపు ఆకాశాన్నంటుతున్న నిత్యవసర సరుకుల ధరలు మరోవైపు చాలీచాలని వేతనాలతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీములలో పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్లు ,హెల్పర్లు ,మినీ వర్కర్లు, ఆశా వర్కర్లు, ఐకెపి వివో లు, మధ్యాహ్న భోజన కార్మికులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తదితర 72 స్కీముల్లో దేశంలో కోటి మంది పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది పనిచేస్తున్నారని, వీరికి గౌరవ వేతనం పేరుతో అతి తక్కువ వేతనాలు ఇస్తూ వెట్టి చాకిరి చేయిస్తున్నారని విమర్శించారు. 2013లో కేంద్ర ప్రభుత్వం ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 45వ సమావేశంలో స్కీం వర్కర్ల అందరినీ కార్మికులుగా గుర్తిస్తామని, కనీస వేతనాలు ఇతర కార్మిక చట్టబద్ధ సౌకర్యాలు కల్పిస్తామని తీర్మానాలు చేశారు. కానీ వీటిని అమలు చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. నిర్లక్ష్యం విడాలని స్కీముల ప్రైవేటీకరణ ఆపాలని, స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, అంగన్వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు శారద, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే సునీత, ఐకెపి వివో ఏ జిల్లా కార్యదర్శి ఈశ్వరమ్మ తదితరులు ప్రసంగించారు. అనంతరం పాల కేంద్రం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ బైఠాయించి ధర్నా నిర్వహించారు .ఈ ధర్నా సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో వచ్చి వినూత్పత్రాన్ని తీసుకున్నారు. అనంతరం వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, శ్రీహరి, రాము, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చమ్మ ,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి నారాయణమ్మ జిల్లా ఉపాధ్యక్షులు బి కవిత , వనపర్తి ప్రాజెక్టు అధ్యక్షులు జ్యోతి , కార్యదర్శి సుమతి, పెబ్బేరు అధ్యక్షులు రాధ పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాలను వెంటనే పరిష్కరించాలి

అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



వనపర్తి : ప్రజావాణి కార్యక్రమం ద్వారా అర్జీదారుల నుండి అందిన దరఖాస్తులను జాప్యం లేకుండా వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం ఐ.డి.ఓ.సి. ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దరఖాస్తుదారులతో ఆమె మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్ లకు సంబంధించిన దరఖాస్తులు ఒకటి అందిందన్నారు. ఇతర శాఖలకు సంబంధించిన దరఖాస్తులు 22 వచ్చాయన్నారు. మొత్తం దరఖాస్తులను ఆమె స్వీకరించినట్లు తెలిపారు. జిల్లా అధికారులు జాప్యం లేకుండా దరఖాస్తులను పరిశీలించి, వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో రెడ్ క్రాస్ నెంబర్ వన్

నవతెలంగాణ వనపర్తి : ఇండియన్ రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు విషయంలో వనపర్తి జిల్లా రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉన్నదని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష అన్నారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు విషయంలో అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి రూ.2,04,000 మొదటి స్థానం కాగా రెండవ స్థానంలో ప్రొఫెషన్ ఎక్సైజ్ శాఖ రూ. 68,000 మూడవ స్థానంలో ఎస్సీ మిషన్ భగీరథ రూ 52,000, నాలుగవ స్థానంలో జిల్లా పౌరసరఫరాల శాఖ రూ. 41,505 నిలిచిందని ఆమె తెలిపారు. అలాగే కొత్తకోట తాసిల్దార్ 50,000, ఘనపూర్ తాసిల్దార్ 18,000 మొత్తం రూ.6,75,000 సభ్యత్వ నమోదు వసూలు చేశారని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కో-ఆపరేటివ్ అధికారి 27 మంది, ఎక్సైజ్ అధికారి 27 మంది సభ్యత్వ సంబంధించిన డబ్బులు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎల్.బి. ఆశిష్ సంగ్వన్ , ఆదనపు కలెక్టర్ వేణు గోపాల్, రెడ్ క్రాస్ చైర్మన్ కాజా కుతుబుద్దీన్, మహిళా సంక్షేమ అధికారిని పుష్పలత, డి.సి.ఓ.కాశీ కంతి, ఎస్సీ మహిళా సంక్షేమ అధికారి సుషిత, ఈ ఈ మిషన్ భగీరథ మేఘ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్దే కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే

నవతెలంగాణ అమరచింత

భారత రాష్ట్ర ప్రభుత్వం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం అనేక నిధులను మంజూరు చేసి అభివృద్ధిలో ముందుండాలన్న ఉద్దేశంతోనే భారత రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని మక్తల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని కెసిఆర్ ప్రభుత్వం అభివృద్ధి పనులకు 50 లక్షల నిధులతో మంజూరైన సిసి రోడ్లకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముఖ్యముగా మనం మున్సిపాలిటీ సాధించుకోవడం జరిగిందని అందులో భాగంగానే మున్సిపాలిటీ అభివృద్ధి చేసుకునే ఉద్దేశం కూడా ప్రభుత్వం పైన ఉందన్న ఉద్దేశంతోనే ఈరోజు నాలుగో వార్డ్ ఐదో వార్డుకు సంబంధించిన సిసి రోడ్లకు 50 లక్షలు రూపాయలు మంజూరు కావడంతో వాటిని సోమవారం శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ఇంతకుముందు మార్కెట్ సముదాయం కోసం రెండున్నర కోట్ల రూపాయలను ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా రోడ్డు డివైడింగ్ బలుపుల కోసం నిధులను కేటాయించడం జరిగిందని, ఇలాగు చెప్పుకుంటూ పోతే అభివృద్ధి చేయడంలో ఏ పార్టీ సాటి రాదని భారత రాష్ట్ర ప్రభుత్వమే అభివృద్ధిలో ముందుంటుందని ఆయన పేర్కొన్నారు.5 ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, తహసిల్దార్ చాంద్ పాషా, మార్కెట్ చైర్మన్ ఎస్ ఏ రాజు, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నర్సింలు గౌడ్, కౌన్సిలర్లు బి ఎస్ రాజ్ కుమార్, లక్ష్మీ వెంకటేష్, సింధు విజయ్, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, మండల ఉపాధ్యక్షులు జింక రవి, పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు, యూత్ అధ్యక్షులు పురుషోత్తం, కో ఆప్షన్ సభ్యులు ఏపీ రాజేందర్, ప్రచార కార్యదర్శి ఎండి రఫీ. ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజేందర్, దాసరి పురుషోత్తం, వీరితోపాటు టిఆర్ఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

'కేంద్ర ప్రభుత్వం పేదలకు తగ్గించిన రేషన్ బియ్యాన్ని యధావిధిగా ఇవ్వాలి '

వనపర్తి టౌన్ : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఇటీవల 2023 డిసెంబర్ వరకు పేదలకు ఉచితంగానే రేషన్ షాప్ ల ద్వారా బియ్యం ఇస్తామని ప్రకటించిన సందర్భంలోనే ప్రతి మనిషికి 6 కేజీల బియ్యం కాకుండా ఐదు కేజీలే ఇస్తామని ప్రకటించడం జరిగింది. కాబట్టి యధావిధిగా ప్రతి మనిషికి 6 కేజీల బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రెవిన్యూ ఏవో గారికి ఈరోజు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వము పేదల కు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా, ప్రతి మనిషికి ఆరు కేజీల బియ్యం నుంచి 5 కేజీలకు తగ్గిస్తూ నిర్ణయం తీసుకోవడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వానికి 168 కోట్ల భారాన్ని తగ్గడం, మరోపక్క పేదలపై 168 కోట్ల భారాన్ని మోపడం జరిగింది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి యధావిధిగా 6 కేజీల బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేయాలి లేదా ఒక కేజీని రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసి ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారుఇది అత్యంత దుర్మార్గమైన పని. రాష్ట్ర ప్రభుత్వం దీని మూలంగా రాష్ట్రంలో వేలాదిమంది రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నవి కూడా పెండింగ్లో ఉన్నాయి. అదేవిధంగా పేర్ల మార్పులు, చేర్పులు చేసుకోవడానికి కూడా అవకాశం లేకుండా ఉంటా ఉంది. కాబట్టి రేషన్ కార్డుల పంపిణీ చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ వెబ్ సైట్ ను ఓపెన్ చేసి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వాలి, పేర్ల మార్పులు చేర్పులకు అవకాశం కల్పించాలి. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా కార్యదర్శి మేకల ఆంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులురాజు ,లక్ష్మన్న రాముడు ఆంజనేయుడు పాల్గొన్నారు..

నిజాన్ని నిర్భయంగా రాసేదే జర్నలిజం: ఎమ్మెల్యే

అమరచింత : నిజాన్ని నిర్భయంగా రాయడమే జర్నలిస్టుల లక్ష్యమని పత్రికలు సమాజానికి వారధి లాంటివని వారు ఎలాంటి దానికి లొంగకుండా నిర్భయంగా వార్తలు రాయాలని మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం అమరచింత మండలం కేంద్రంలోని ఐదో వార్డ్ కాలనీలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం నవతెలంగాణ2023 వ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ముసుగులో ఉన్న విషయాలను వెలికి తీసి ప్రతి ఒక్కరికి తెలియజేయడమే పత్రికల ముఖ్య ఉద్దేశం అన్నారు. పత్రికలు ప్రజలకు వారధిగా పని చేస్తాయని విలేకరులు ఈ విషయాల్లో చాలా ప్రాముఖ్యమైన పాత్ర వహిస్తారని ఆయన పేర్కొన్నారు. జర్నలిజం అంటే సామాన్య మైన విషయం కాదని వారు ఎక్కడెక్కడో తిరిగి ఎన్నో రకాల విషయాలను సేకరించి మనకు పత్రిక రూపంలో మనకు చూపించడం వారి యొక్క ప్రత్యేకత అని ఆయన కొని ఆడారు. జర్నలిస్టు పత్రిక సోదరులు నీతి నిజాయితీగా వార్తలు రాయడం లో నిక్కచ్చిగా నిజం నిగ్గు తేల్చి రాయాలని ఆయన జర్నలిస్టులకు సూచించారు.ఈ సందర్భంగా జర్నలిస్టులను ప్రత్యేకంగా నేను అభినందిస్తున్నాను. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంగమ్మ నాగ భూషణం గౌడ్, మాజీ జెడ్పిటిసి రాజేందర్ సింగ్, మార్కెట్ చైర్మన్ ఎస్ ఏ రాజు, తహసిల్దార్ చాంద్ పాషా, మండల అధ్యక్షులు రమేష్ ముదిరాజ్, పట్టణ అధ్యక్షులు నర్సింలు గౌడ్, మండల ఉపాధ్యక్షులు జింక రవి, మండల ప్రధాన కార్యదర్శి వెంకటేష్, పట్టణ కార్యదర్శి చిన్న బాలరాజు, కౌన్సిలర్ బిఎస్ రాజకుమార్, లక్ష్మి వెంకటేష్, సింధు విజయ్, కో ఆప్షన్ సభ్యులు ఏపీ రాజేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజేందర్, పాల్గొన్నారు

కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

అమరచింత : కుల వివక్ష వ్యతిరేక పోరాట సంగం నూతన సంవత్సర2023 వ క్యాలెండర్ ను మండల తహసిల్దార్ షేక్ చాంద్ పాషా ఆవిష్కరించారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో క్యాలెండర్ను ఆవిష్కరించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కులమతాలకు అతీతంగా పోరాటం చేస్తుందని అందరూ సమానంగా ఉండాలన్నదే కులమతాలకు తావి వద్దని చిన్నచూపు చూడొద్దని అందరూ సమానమే అని దానికోసం కుల వివక్షత వ్యతిరేక పోరాటం సంగం అహర్నిశలు పనిచేస్తుందని ఆయన అన్నారు. దళితులను అంటరాని వారిగా చూడడం సరైన పద్ధతి కాదని వాటి వ్యతిరేకంగాకేవీపీఎస్ సంఘం పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ అజయ్, మండల నాయకులు నేపాల్, వినోద్ పాల్గొన్నారు.

23వ వార్డులో ఇంటింటికి క్యాలెండర్లు పంపిణీ

నవతెలంగాణ వనపర్తి

వనపర్తి పట్టణంలోని 23 వ వార్డులో తెలంగాణ రాష్ట్ర మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముద్రించిన 2023వ సంవత్సరం క్యాలెండర్లను ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో నందిమల్ల భువనేశ్వరి, కౌన్సిలర్ బీ.ఆర్.ఎస్. పార్టీ నాయకులు నందిమల్ల శ్యామ్ కుమార్, సబిరెడ్డిడి చెన్నారెడ్డి, రాములు, అశ్విని, దేవాందర్, నరేందర్ గౌడ్ తదితరుల పాల్గొన్నారు.

123 కు చేరుకున్న గుడిసెల భూ పోరాటం.

నవతెలంగాణ- అమరచింత

ఇందులేని నిరుపేదలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుంపాయి కుంటలో లబ్ధిదారుల గుడిసెల భూ పోరాటం లో ఆయన పాల్గొని మాట్లాడుతూ. ఈరోజుకు 123వ రోజుకు చేరుకుందని ఆయన అన్నారు. ఇన్ని రోజులు అయినప్పటికీ ప్రభుత్వం కానీ అధికారులు కానీ పట్టించుకోవడంలేదని వారి ఆవేదన ఎవరికి అర్థం అవడం లేదన్నారు. ఇక్కడ ఇండ్లు కావాలని నిరసన తెలుపుతూ గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్న వారిని అధికారులు పరిశీలించి నిజమైన వారిని గుర్తించి సర్వే చేయించి వారికి పొజిషన్ హద్దులు చూపించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వేసుకొని పగలు రాత్రి అక్కడే పనులు చేసుకుంటూ తమ జీవితాలను వెలదీస్తున్న అధికారులు నిమ్మకు నీది ఎత్తినట్టుగా ఉండటం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో వారికి అండగా ఉంటూ వారికి ఉండటానికి కరెంటు ట్యాంకర్ల ద్వారా త్రాగు నీళ్లు ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వారి ఇబ్బందులు అర్థం చేసుకొని వారికి తగు న్యాయం చేయాలని న్యాయమైన సమస్యపై పోరాటం చేస్తున్న వారికి అండగా ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. తక్షణమే అధికారులు స్పందించి ఇప్పటికైనా వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏ బుచ్చన్న, అనంతమ్మ, నిరుపేదలు పలువురు పాల్గొన్నారు.

గౌడ బాధితునికి ఆర్థికసాయం

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మండలం మిరాసిపల్లి గ్రామానికి చెందిన రామన్ గౌడ్ కు ప్రమాదానికి గురై కాగా హాస్పత్రి ఖర్చుల నిమిత్తం గౌడ సంఘం తరపున 20వేలు ఆర్థికసాయం చేశారు. వనపర్తి జిల్లా గౌడ సంఘం గౌరవ అధ్యక్షులు జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా, మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో 20వేలు సేకరించి సాయం చేయడం జరిగిందని నర్సింహ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిరాసిపల్లి గ్రామానికి చెందిన రామన్ గౌడ్ గత 15 రోజుల క్రితం కాలు ఫ్యాక్చర్ కావడం జరిగింది. వారి యొక్క కుటుంబ పరిస్థితి రోజు కూలి పని చేస్తే తప్ప వారి యొక్క జీవనం సాగేలా లేదు. గ్రామంలో అద్దె ఇల్లు తీసుకొని కిరాయి చెల్లిస్తూ జీవనం గడుపుతున్నారు. ఇట్టి విషయాన్ని జిల్లా, మండల కమిటీ దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించి ఆర్థికంగా ఆదుకోవాలని కోరుతూ బాధితుని పరామర్శించి 20వేలు ఆర్థికసాయం చేశామని తెలిపారు.అలాగే ఇంకా భవిష్యత్తులో అన్ని విధాలుగా ఆదుకునేందుకు జిల్లా, మండల కమిటీ ఉందని భరోసా నిచ్చారు.

కేసీఆర్ ప్రధానమంత్రి కావాలని వేముల గ్రామస్తుడు పాదయాత్ర

కొత్తకోట : సీఎం కేసీఆర్ ప్రధాన మంత్రి కావాలని అలంపూర్ నియోజకవర్గంలోని ఇటిక్యాల మండలం వేముల గ్రామం నుండి ప్రగతి భవన్ వరకు పాదయాత్ర చేస్తున్న రిటైర్డ్ సిఆర్ పిఎఫ్ జవాన్ ఆనంద్ ను కొత్తకోటలో బీఆర్ ఎస్ నాయకులు స్వాగతం పలికారు. ముందుగా శాలువతో కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేషవ రెడ్డి , వైస్ ఎంపీపీ వడ్డే శ్రీనివాసులు,11 వ వార్డ్ ఇంచార్జ్ నరమోని అయ్యన్న,అమడబాకుల సర్పంచ్ బుచ్చన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ,కో ఆప్షన్ సభ్యులు సుజాతశ్రీనువాసులు, బిఆర్ఎస్ నాయకులు హనుమంతు,సాయిలు, కురుమన్న, టీజీ మహేష్ ,వెంకటన్న, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఓకే ఊరిలో మూడు కుటుంబాలను పరామర్శ.

వంగూరు : వంగూరు మండలం పోల్కంపల్లి గ్రామంలో మూడు కుటుంబాలను పరామర్శించిన పోతుగంటి భరత్ ప్రసాద్.మీసాల జంగయ్య తమ్మునికి కిందపడి కాలు విరిగిపోయింది ఆ విషయం తెలుసుకున్న భరత్ మీసాల రాజును పరామర్శించడం, వేముల రంగయ్య నిన్న చనిపోవడం జరిగింది వారి కుటుంబాన్ని , సుర్వి నారాయణ కొడుకు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో నీలోఫర్ హాస్పిటల్ లో చనిపోవడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి భరత్ ప్రసాద్ వారి స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని , మరియు వీరికి ప్రభుత్వం తరఫున ఆర్థిక సాయం అందే విధంగా చర్యలు తీసుకుంటామని వారికి ధైర్యాన్ని కల్పించారు. అచ్చంపేట నియోజకవర్గంలోని మండలాల వారిగా ఎలాంటి సమస్యలు లేకుండా పరిష్కరించినందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు నారాయణ రావు, అంకు సురేందర్,సీనియర్ నాయకుడు సాయన్న, లింగారెడ్డి,మాజీ ఎంపిటిసి నాగయ్య,వార్డు నెంబర్ మద్దెల బండ శేఖర్, డొక్కువెంకటయ్య, సుర్వి శంకర్, బత్తుల జైపాల్, మీసాల నిరంజన్, మీసాల గోపాల్, మద్దెలబండ బక్కయ్య, బలయ్య, అంకు వెంకటయ్య. సుర్వి శ్రీను, భోజరాజు వెంకటయ్య, డొక్కు సాయిలు, శ్రీనివాసులు, రాజేశ్వర్ , కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

ఆర్బీవిఆర్ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు

కొత్తకోట : ఆర్బీవిఆర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలు అందించి వైద్య పరీక్షలు నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపాల్ రామలింగేశ్వర రెడ్డి అన్నారు. సోమవారం కొత్తకోట మండలం విలియంకొండ గ్రామ సమీపంలోని రాజబహదూర్ వెంకట్రామిరెడ్డి పాఠశాలలో సోమవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో వనపర్తికి చెందిన ప్రభుత్వ సర్వజనిక, మహబూబ్ నగర్ ఎస్వీఎస్ హాస్పత్రికి చెందిన వైద్యులచే విద్యార్థులకు వైద్య సేవలు అందించినట్లు తెలిపారు.ఈ వైద్య సేవలు అందించిన ప్రభుత్వ సర్వజనిక, ఎస్వీఎస్ హాస్పత్రి వైద్యులకు నిర్వాహకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దామోదర్ రెడ్డి, కార్యదర్శి మట్టారెడ్డి, ఉప కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, కోశాధికారి మోహన్ రెడ్డి, మేనేజ్మెంట్ సభ్యులు కృపాకర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, హెల్త్ కమిటీ కన్వీనర్ మనిమాల, శాశ్వత సభ్యురాలు భారతి, మేనేజర్ సుధాకర్ రెడ్డి పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వార్డ్ కౌన్సిలర్ ఔదార్యం

ఆత్మకూరు : ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డు కానాపురం కౌన్సిలర్ చెన్నయ్య పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత నెలలో జరిగిన పోలీస్ కానిస్టేబుల్ ఈవెంట్స్ లో అర్హత సాధించి కోచింగ్ కి వెళ్లలేని పేద విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్టడీ మెటీరియల్ను అభ్యర్థులకు అందించడం జరిగింది. మరియు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ కి మహేష్ గౌడ్ తన వంతు సహాయంగా ప్రోత్సహిస్తూ ఐదువేల రూపాయలు నాగార్జున కూడా అందించడం జరిగింది అందుకు అభ్యర్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆత్మకూరు సిఐ కే.ఎస్ .రత్నం, కమిషనర్ రమేష్ కౌన్సిలర్ చె న్నయ్య ,అమరచింత ఎస్సై శివ శంకర్ ,ఆత్మకూరు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, అభ్యర్థులు పాల్గొన్నారు.

కరెంట్ షాక్‌తో గుడిసే దగ్ధం

ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో నల్లకుంట కాలనీలో మేదరి ఎల్లయ్య గుడిసె దగ్ధం షార్ట్ సర్క్యూట్తో రెండు లక్షల రూపాయలు రెండు తొలాల బంగారు నిత్యవసర సరుకులు కట్టుబట్టలు తప్ప ఏమి మిగలలేదు మొత్తం ఖాళీ బూడిద అయినట్లు బాధిత కుటుంబ తెలిపారు. సమాచారం అందించిన గడ్డం కృష్ణారెడ్డి.. మేదరి ఎల్లయ్యకు సంబంధించిన గుడిసె దగ్ధం సంఘటనపై సమాచారం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి వెంటనే స్పందించి సంఘటన స్థలానికి వెళ్లారు. వెంటనే విద్యుత్ సరఫరా నిలిపివేయాలని సంబంధిత ఏడికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్కు సమాచారం ఇచ్చారు. సమీపంలో బోరు కుళాయిల ద్వారా నీటి సరఫరా చేయించి పెద్ద ఎత్తున జరిగే ప్రమాదాన్ని అరికట్టారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వపరంగా ఆదుకోవాలని ఆయన కోరారు.

ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ను రద్దు చేయాలి

కొల్లాపూర్ / కందనూలు : కొల్లాపూర్, కందనూలులలో సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ఐసీడీఎస్ జూనియర్ అసిస్టెంట్ సువర్ణకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డీ.ఈశ్వం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి జీ. అశోక్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం యాప్ తీసుకురావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్ ట్రాకర్ యాప్ ద్వారానే ఆన్లైన్ పని చేస్తారని ఎన్‌హెచ్‌టిఎస్ యాప్‌ను రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ జిల్లా నాయకురాలు నీరజ, చెన్నమ్మ, లక్ష్మి, శ్రీశైలమ్మ, చంద్రు, సఫియా, రేవతి, సుగుణ, పుష్పలత,పద్మ సీఐటీయూ నాయకులు వెంకటేష్, జగదీష్ , శివరాం పాల్గొన్నారు.

నవ తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - బిజినేపల్లి

నవతెలంగాణ నూతల క్యాలెండర్‌ను తాహసీల్దార్ ఆఫీస్‌లో అంజిరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యలపై అనునిత్యం ప్రజలకు చేరువగా ఉంటుందని ఆనాటి ప్రజాశక్తి నుంచి నేటి నవ తెలంగాణ పత్రిక ప్రజల పక్షాన ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు బోనాసి శుభాకర్, నవ తెలంగాణ వట్టెం మహేష్ , సీనియర్ పాత్రికేయులు మొల్గార్ మహేందర్, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



బడి బయటి పిల్లలను బడిలో చేర్పించాలి

నవ తెలంగాణ - తిమ్మాజీపేట

బడి బయట పిల్లలను బడిలో చేర్పించాలని మండలకేంద్రంలో సోమవారం స్కూల్ కాంప్లెక్స్ సీఆర్‌పీ వెంకటయ్య బోయగిరి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జైపాల్ రెడ్డి గ్రామంలో ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. గ్రామంలోబడికి రాని పిల్లల తల్లిదండ్రుల వద్దకు వెళ్లి చదువు ప్రాముఖ్యత ను వివరించారు.బడికి వెళ్లని పిల్లలు ఎవరైనా ఉంటే పాఠశాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

నాగర్‌కర్నూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ - కందనూలు

హైదరాబాదులో ఈ నెల 6,7,8, తేదీల్లో నిర్వహించిన మొదటి సౌత్ ఇండియా తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో నాగర్‌కర్నూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. 2022 -2023 యూసఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించారు. సౌత్ ఇండియా ఛాంపియన్షిప్‌లో కర్ణాటక తమిళనాడు ఆంధ్ర ప్రదేశ్ పాండిచ్చేరి తెలంగాణ రాష్ట్రాల నుంచి దాదాపు 700 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తెలంగాణ నుంచి నాగర్కర్నూల్ జిల్లాకు చెందిన ఇద్దరు మెడల్ సాధించారు. శ్రీవాణి పుంసే విభాగంలో సిల్వర్ మెడల్, మాస్టర్ ఏ రవికుమార్ అండర్ -40 విభాగంలో గోల్డ్ మెడల్ సాధించారు. గెలుపొందిన వారికి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ట్రెజరర్ మహేశ్వర్, తెలంగాణ తైక్వాండో సెక్రెటరీ వాజ్ అలీ ఖాన్, ట్రెజరర్ సురేష్, ఇండియా తైక్వాండో టెక్నికల్ చైర్మన్ దినేష్ కుమార్‌లు మెడల్స్ అందజేశారు.మెడల్ సాధించిన వారిని నాగర్ కర్నూల్ జిల్లా తైక్వాండో అధ్యక్షులు భాస్కర్ గౌడ్ ఉపాధ్యక్షులు సురేందర్‌రెడ్డి, ట్రెజరర్ స్వాతిలు అభినందించారు.

డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ - తిమ్మాజీపేట

మండలకేంద్రంలోని వనరుల కార్యాలయంలో ఎంపీపీ రవీంద్రనాథ్‌రెడ్డి మండల విద్యాధికారి శ్రీనివాసులుతో కలిసి టీపీటీయూ జిల్లా అధ్యక్షులు సాయిరెడ్డి సోమవారం టీపీటీయూ నూతన సంవత్సర డైరీతో పాటు క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు. జిల్లా అధ్యక్షులు సాయిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో అన్ని సంఘల కంటే ముందుండి ఏ సమస్య రాకుండా చేసేది టీపీటీయూ మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు వేణుగోపాల్ గౌడ్ , తిమ్మాజిపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, టీపీటీయు మండల అధ్యక్షులు శేఖర్, ప్రధాన కార్యదర్శి శివరామ కృష్ణ గౌడ్, టీపీటీయూ నాయకులు సాంబయ్య,నందకిషోర్,మహిళా ఉపాధ్యక్షులు పూర్ణిమ, పుష్పవతి జిల్లా బాధ్యులు అశోక్ సుధాకర్ గౌడ్ , సభ్యులు డీవీ రాజు ,రవితేజ పాల్గొన్నారు.

నేడు చెక్కుల పంపిణీ

తాడూర్ : మంగళవారం కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ కార్తీక్ కుమార్ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని నాగదేవ్‌పల్లి, పాపగల్,పోల్మూర్ , శిషవాడ , తాడూర్ , తుమ్మల సుగుర్ , యాద్దిరెడిపల్లి , యత్మతాపూర్, యంగంపల్లిలలో కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే క్యాంపస్ నందు నిర్వహించనున్న చెక్కుల పంపిణీ కార్యక్రమానికి లబ్ధిదారులు హాజరై చెక్కులను తీసుకోవాలని తహసీల్దార్ సూచించారు.

రేపు జాతీయ స్థాయి క్రీడాకారుల ఎంపిక

వెల్దండ : 13 వ సీనియర్ జాతీయ స్థాయి లంగడ పోటీలకు మహిళ ,పురుషుల క్రీడాకారుల ఎంపిక నిర్వహిస్తున్నట్లు లంగడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చంద్ర మోహన్ , ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం వెల్దండ మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో నిర్వహించనున్న ఎంపికలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ జిల్లా క్రీడాకారులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఇక్కడ ఎంపిక చేసిన క్రీడాకారులు నుంచి ఫిబ్రవరి 3 నుంచి 5 వరకు తమిళనాడు రాష్ట్రంలోని తిరుపూరు పట్టణంలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

వెల్దండ : వెల్దండ మండల వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని విద్యార్థులు ,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గుల పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి , ఎంపీటీసీ ఉమా విజేందర్ రెడ్డి లు పాల్గొని ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. వాసవీ క్లబ్ అధ్యక్షులు బాదం పాండు, వనిత క్లబ్ అధ్యక్షురాలు బాదం సక్కు ,వాసవీ క్లబ్ జిల్లా నాయకులు పూరి వజ్రాలింగం, పూరి రమేష్, ఇరివెంటి రమేష్, నాగరాజులతో కలిసి బహుమతులను ప్రదానం చేశారు.

జననేతకు ధ్యాప నిఖిల్ రెడ్డికి జేజేలు

ఊరుకొండ : ఆపదలో ఉన్నవారిని ఆదుకుంటూ., నేనున్నానంటూ భరోసా కల్పిస్తున్న జననేత, మాదారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డికి మండల ప్రజలు జేజేలు పలుకుతున్నారని డీఎస్ఆర్ యువసేన సభ్యులు రామవత్ లచ్చిరామ్ నాయక్ అన్నారు. సోమవారం ఊరుకొండ మండలంలోని అమ్మపల్లితండాకు చెందిన బిచ్యానాయక్(45) అనారోగ్యంతో బాధపడుతు ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల ద్వారా సమాచారం తెలుసుకున్న మాధారం సర్పంచ్ ధ్యాప నిఖిల్ రెడ్డి 5వేల ఆర్థిక సహాయం యువసేన సభ్యుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా రామవత్ లచ్చిరామ్ నాయక్ మాట్లాడుతూ.. మండలంలో ఎక్కడ ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ భరోస కల్పిస్తూ తనదైన శైలిలో ఆర్థిక సహాయం అందజేస్తున్నారని అన్నారు. ఇలాంటి నాయకుడు మన మండలంలో ఉండటం అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, డీఎస్ఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

హరితహారంను ఎంపీపీ పరిశీలన

కోడేరు : మండలంలోని కొండపల్లి జనం పల్లి లోని హరితహారం ను కోడేరు మండలం ఎంపీపీ కొండ రాధా సుధాకర్ రెడ్డి సందర్శించారు. ప్రభుత్వ సూచనల మేరకు సకాలంలో హరితహారం మొక్కలను సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండ్రావుపల్లి సర్పంచ్ వెంకటస్వామి, ఎర్రన్న భావి తండా సర్పంచ్ లచ్చిరామ్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఫాతిమా షేక్ ఆశయాలు నెరవేరుస్తాం

కందనూలు : భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయుని ఫాతిమా షేక్ ఆశయాలు నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కదలి రావాలని ఫాతిమా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి మహమ్మద్ షర్ఫుద్దీన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనం వద్ద సవేరా మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారత దేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయుని ఫాతిమా షేక్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాలలు అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సవేరా మైనార్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ గౌస్ పాషా, సభ్యులు హసన్ బావజీర్, ఎండి మొహమ్మద్ కలీం, సయ్యద్ మజీద్, సయ్యద్ ముజీబ్, ఎండి నిజాం, తయ్యబ్, మొహమ్మద్ హనీఫ్, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

షేక్ ఫాతిమాకు ఘన నివాళి

ధన్వాడ : చదువుకునే హక్కు లేని ఈ దేశంలో బహుజన వర్గాలకు చదువు నేర్పిన సావిత్రి భాయి పూలే దంపతుల సహోద్యోగి షేక్ ఫాతిమా జయంతి సందర్భంగా ధన్వాడ మండల కేంద్రంలో బీఎస్పీ నియోజకవర్గ ఇంచార్జ్ బొదిగెలి శ్రీనివాస్ ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు రవి యాదవ్,మండల,మైనారిటీ కన్వీనర్ సయ్యద్ మహమ్మద్,మండల కార్యదర్శి కడప రాయుడు,భాస్కర్ రెడ్డి, బీఎస్పీ నాయకులు,నర్సింగ్ రావు,తిమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

సర్వేంద్రియానాం నయనం ప్రధానం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవ తెలంగాణ - కందనూలు

రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచనలో నుండి వచ్చిన ఒక బృహత్తర కార్యక్రమం కంటివేలుగు కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమేకమై, మనసుపెట్టి పని చేసి విజయవంతం చేయాలని, సర్వేంద్రియానాం నయనం ప్రధానమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం నాగర్ కర్నూలు జిల్లా లోని మంతటి క్రాస్ రోడ్డు తేజ కన్వెన్షన్ హాల్లో ఏర్పాటు చేసిన 2వ విడత కంటి వెలుగు కార్యక్రమం అవగాహన సదస్సుకు రాష్ట్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానం అనే నానుడి మాటలను ఉటంకిస్తూ తెలంగాణ లో ప్రజల అంధత్వాన్ని గుర్తించి నివారించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని జనవరి 18వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్నట్టు తెలిపారు. ఈ లోకాన్ని చూడడానికి, అర్థం చేసుకోవడానికి అత్యంత ప్రధానం దృష్టి అని, అంధత్వం నివారించడానికే కంటివెలుగు కార్యక్రమం నిర్వహించామన్నారు. నాగర్ కర్నూలు జిల్లాలో కంటివెలుగు శిబిరాల నిర్వహణ కోసం 50 బృందాలను



ఏర్పాటు చేశామన్నారు.కంటివెలుగు విజయవంతానికి వైద్యసిబ్బంది, ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా కృషిచేయాలని ప్రభుత్వ కార్యక్రమాన్ని స్వంత కార్యక్రమంగా ప్రజాహితం గా భావించి విజయవంతం చేయాలన్నారు. ప్రజలను చైతన్యం చేసి కంటివెలుగు పరీక్షలు 18 సంవత్సరాలు ప్రతి ఒక్కరిని చేయించాలని పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతమైన, భవిష్యత్ తెలంగాణ సమాజం నిర్మాణమవుతున్నదని తెలిపారు. రాబోయేకాలంలో ప్రపంచ ఆరోగ్యసూచీలో భారతదేశంలో తెలంగాణ మొదటిస్థానంలో నిలవనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కంటివెలుగులో భాగంగా గ్రామాలలో ప్రజాప్రతినిధులు, అధికారులు పల్లెనిద్రలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అచ్చంపేట శాసన సభ్యులు గువ్వల బాలరాజు,జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్, ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ శాంతకుమారి, అదనపు కలెక్టర్ మనుచౌదరి, జిల్లా వైద్యాధికారి సుధాకర్ లాల్ అందరూ మున్సిపల్ చైర్మన్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచులు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

'ప్రజావాణి' ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగాణ - కందనూలు

ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పీ. ఉదయ్ కుమార్ అ ధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్‌తో కలిసి అర్జీలను స్వీకరించారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావాణి ఫిర్యాదులు తీసు కోవడమే కాకుండా సత్వరమే పరిష్కరించి అర్జీదారునికి తగిన న్యాయం చేయాలని సూచించారు. ప్రజావాణిలో భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్లు, ఆసరా పింఛన్లు, ఇతరాలు కలిపి 38 ఫిర్యాదులు వచ్చాయని ఆయన పే ర్కొన్నారు. ప్రతి ప్రజావాణికి జిల్లా అధికారులు విధిగా సమయానికి రావాలని అనుమతి లేనిదే గైర్హాజరు కావొద్దని ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను నేరుగా ధరణిలోనే అప్పటికప్పుడే పరిష్కరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న బాలుర మైనార్టీ గురుకుల పాఠశాలకు 5 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి అనిల్‌ప్రకాష్‌తో కలిసి మైనార్టీ గురుకుల పాఠశాల ప్రినిపాల్ మునవర్ సుల్తానా ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ బిజినపల్లి, తాడూర్ తహసిల్దార్లు వెంటనే ఐదు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని మైనార్టీ గురుకుల పాఠశాలకు కేటాయించేలా ఆదేశాలు జారీ చేయాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యసంపదను దోపిడీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా నాయకులు, గుడిపల్లి మత్స్య సహకార సంఘం సభ్యులు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గత కొన్ని రోజులుగా గుడిపల్లి రిజర్వాయర్‌లో మత్స్య సంపదను లూటీ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరగా.. ప్రజావాణి లో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన.... మీరు పోలిస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోండి అని అదనపు కలెక్టర్ తెలిపారు.కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో, ప్రభుత్వ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నా తమకు న్యాయం జరగడం లేదని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా కార్యదర్శి బచ్చలి బంగారయ్య, నాగర్ కర్నూల్ మండల మత్స్య సహకార సంఘాల మండల అధ్యక్షుడు గూళ్ళ హరికృష్ణ, గుడిపల్లి రిజర్వాయర్ అధ్యక్షుడు ఎర్రవోలు చిన్నయ్య, గువ్వల పర్వతాలు,యనమోనిఅజ్మీర్, గువ్వల రాములులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్‌ను కలిసిన గోలి శ్రీనివాస్‌రెడ్డి

నవ తెలంగాణ - వెల్దండ

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్అథారిటీ చైర్మన్ నియమితులైన ఈడిగ ఆంజనేయులు గౌడ్‌ను బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి , పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్ లు సోమవారం కలిశారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా శాఖ చైర్మన్‌గా పదవికి వన్నె తెచ్చే విధంగా పనిచేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పెద్దాపూర్‌బీఆర్ఎస్ నాయకులు రాజశేఖర్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సమస్యలు పట్టని ఎమ్మెల్యే

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు విద్యార్థుల సమస్యలు పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే, నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు డాక్టర్ సీ వంశీకృష్ణ ఆరోపించారు.సోమవారం అచ్చంపేట మండలం నడింపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మాట్లాడి అక్కడ ఆహారం నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే గువ్వల కొండనాగుల పాఠశాలను సందర్శించి అక్కడ విద్యార్థులకు అన్నం వడ్డిస్తూ ఫోటోలకు ఫోజులు ఇవ్వడం కాదన్నారు. ఇక్కడి గురుకుల పాఠశాలలో ఆహారనాణ్యతను చూడాలన్నారు. ఇక్కడ మెనూ పాటించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న అచ్చంపేట ప్రాథమిక పాఠశాలలో బియ్యం సరిగ్గా లేక ఆ బియ్యాన్ని పాఠశాల అవరణలో అరపోసి వండుతున్నారు అని గుర్తుకు చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలో విద్య, వైద్యం ఎందుకు సరిగ్గా కల్పించడం లేదని ప్రశ్నించారు.

డీవైఎఫ్ఐ నేతల అరెస్టులను ఖండించాలి

నవతెలంగాణ - అచ్చంపేట : చలో ప్రగతిభవన్ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా సోమవారం జిల్లా అధ్యక్షులు వర్దం సైదులును అక్రమంగా అరెస్ట్ చేసి అచ్చంపేట పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ...పోలీస్ రిక్రూట్ మెంట్‌లో జరిగిన అవకతవకలుఅరికట్టాలని పాత పద్ధతిలోనే రిక్రూట్మెంట్ కొనసాగించాలన్నారు. రన్నింగ్‌కు సంబంధించి 800 మీటర్ల నుంచి 1600 వరకు పెంచడం ఇలాంటి అవకతవ నిర్ణయాలు చేయడంతో అభ్యర్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిధంగా రన్నింగ్ లో అర్హత సాధించిన వారందరికీ మెయిన్స్ లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.

అనుదినం జనస్వరం 'నవ తెలంగాణ'

నవతెలంగాణ - బల్మూరు

అనుదినం జనస్వరం నవ తెలంగాణ పత్రిక అని సర్పంచ్ సీపీఎం నాయకులు అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట తెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొన్న సర్పంచ్ శివశంకర్ సీపీఐ(ఎం) మండల నాయకులు మాట్లాడారు.ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు రాయడంలో నవతెలంగాణ ముందుంటుందని పలువులు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎస్పీ ప్రజావాణిలో 10 ఫిర్యాదులు

నవతెలంగాణ కందనూలు

సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 10 మంది ఫిర్యాదు దారులు వచ్చారు. ఫిర్యాదు దారులతో జిల్లా ఎస్పీ కె మనోహర్ స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

కరాటే పోటీలో సర్వారెడ్డిపల్లి విద్యార్థులు ప్రతిభ

వంగూరు : వంగూర్ మండలంలోని సర్వారెడ్డిపల్లి యుపిఎస్ పాఠశాల కు చెందిన విద్యార్థులు ఈనెల 7వ తేదీన మహబూబ్నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలో జీకే మాస్టర్ కరాటే ఇండియా వారి ఆధ్వర్యంలో 12వ జాతీయ స్థాయి కరాటే టోర్నమెంట్ చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు.ఈ జాతీయ స్థాయి టోర్నమెంట్లో వంగూరు మండలం సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు పసిడి పథకాలు సాధించారు. కరాటే మాస్టర్ లక్పతి తెలిపారు .అనంతరం వర్ష శ్రీమాన్ మరియు గౌతమ్ గోల్డ్ మెడల్ సాధించారు లోకేష్ కుమార్ బ్రాంజ్ మెడల్ సాధించారు. మెడల్ సాధించిన విద్యార్థులను క్లబ్ ఫౌండర్ కృష్ణ రవి మాస్టర్ సీనియర్ మాస్టర్ శివకుమార్ గోపి మాస్టర్ స్థానిక మాస్టర్ సభావత్ లక్పతీ అభినందించారు అదేవిధంగా సోమవారం యూపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులువిద్యార్థులను అభినందించారు.

పార్టీలకు అతీతంగా బహుజనులు ఏకం కావాలి

- జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్

నవ తెలంగాణ - బిజినేపల్లి

పార్టీలకు అతీతంగా బహుజనులు ఏకం కావాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి కుమార్ పిలుపునిచ్చారు.సోమవారం బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) ఆధ్వర్యంలో శాయిన్ పల్లి బ్రిడ్జి వద్ద గల మార్కండేయ రిజర్వాయర్ శిలాఫలకాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ మార్కండేయ రిజర్వాయర్ వచ్చుడో- మర్రి సచ్చుడో అనే నినాదం 2018 ఎన్నికల్లో ఇచ్చి, ఆ ఎన్నికల్లో గెలిచిన విషయాన్నీ గుర్తు చేశారు. రైతులకు సరైన నష్ట పరిహారం అందించి రిజర్వాయర్ కడితే బీఎస్పీ స్వాగతిస్తుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బహుజనులు అంతా ఏకమై, బహుజన రాజ్యాధికారం సాదించుకోవాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ అంతటి నాగన్న మాట్లాడుతూ బహుజనులు పాలకులు ఐతే తప్ప, బహుజనులపై దాడులు ఆగవని అన్నారు. అట్లాగే బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జి నాసి రాంచంద్రం మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు అధికారం ఉందని ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. బహుజనులపై దాడి చేస్తే, పార్టీలకు అతీతంగా స్పందిస్తామని తెలిపారు. అనంతరం శాయిన్ పల్లి తండాకు వెళ్లి వాల్యా నాయక్ ను పరామర్శించారు. వాల్యా నాయక్ కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. వాల్యా నాయక్ కుటుంబానికి బీఎస్పీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలిపారు. వాల్యా నాయక్ పై దాడి చేసిన వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. వాల్య నాయక్ ఇంటి దగ్గర పోలీస్ పీకెటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. సంఘటనపై జిల్లా కలెక్టర్ స్పందించి, వాల్య నాయక్ కుటుంబానికి తోడ్పాటు అందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ అధ్యక్షులు పృథ్వీ రాజ్, ఉపాధ్యక్షులు పరుశరామ్, కోశాధికారి ఆనంద్, బీఎస్పీ మండల అధ్యక్షులు రాంచందర్, ప్రధాన కార్యదర్శి శివ కృష్ణ, మండల నాయకులు మల్లేష్, లక్ష్మణ్, రాజ్, రాములు, శ్రీనువాసులు, నాగేష్, శ్రీహరి, ఆంజనేయులు, అనీల్, శివ, రామకృష్ణ, వెంకటేష్ బహుజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వెంకట రమణ, బహుజన మేస్త్రి సంఘం జిల్లా అధ్యక్షులు డి. రాముడు, బీవీఫ్ మండల కన్వీనర్ వెంకటేష్‌లు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ తీరుకు నిరసనగా మహిళల ఆందోళన

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి పట్టణంలోని మహిళ సంఘానికి రావలసిన డబ్బులను చెల్లించకుండా మున్సిపల్ చైర్మన్ సత్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారని మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళలు సోమవారం పట్టణంలోని మహబూబ్ నగర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రోడ్డుపై బైఠాయించి వాహనాలను అడ్డుకుని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహిళా సంఘం నాయకురాలు రేష్మ బేగం రాజేశ్వరి మాట్లాడుతూ రెండు సంవత్సరాల క్రితం చేపట్టిన కార్యకలాపాలకు సంబంధించి డబ్బులు విడుదల అయితే మహిళా సంఘానికి చెల్లించకుండా ప్రిన్సిపల్ చైర్మన్ వారి పార్టీకి సంబంధించిన వారికి చెల్లిస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయంలో సమంత శాఖ అధికారులు సైతం చైర్మన్ కు వత్తాసు పలుకుతున్నారని మండిపడ్డారు. వెంటనే మాకు రావాల్సిన డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మహిళలకు నచ్చచెప్పి ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యురాలు పాల్గొన్నారు.

' నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలి '

కందనూలు : నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని బీఎస్ఎఫ్ బహుజన విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షుడు కే రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమ వారం విజేత జూనియర్ కళాశాలలో బహుజన విద్యార్థి సమైక్య కమిటీ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రానికి పెద్ద పెద్ద ఇండస్ట్రీలు తీసుకువచ్చామని వాటితో లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్న మని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నా అవేవి అమలుకు నోచుకోవడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాల న్నారు. అనంతరం బీఎస్ఎఫ్ బహుజన విద్యార్థి సమైక్య నూతన పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా లక్ష్మణ్, కార్యదర్శిగా అశోక్ , కోశాధికారిగా రాజు, సహాయ కార్యదర్శిగా కుమార్, రాజశేఖర్‌లను, బాలికలకు సంబంధించి టౌన్ కన్వీనర్‌గా ఝాన్సీ లక్ష్మీబాయి, ఉపాధ్యక్షులుగా ఎం శివాని, మానస, సుస్మితలను ఎన్నుకున్నారు.

డిజిటల్ విధానాన్ని రద్దు చేయాలి :డీవైఎఫ్ఐ

కొల్లాపూర్ రూరల్ : ఎస్సై, కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షల్లోని సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ. శివ వర్మ అన్నారు. సోమవారం చలో ప్రగతి భవన్ ముట్టడి ఎస్ఐ, కానిస్టేబుల్ ప్రవేశ పరీక్షల్లో జరిగిన అవకతవకలను సరిచేసి హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం ప్రశ్నాపత్రంలో తప్పుగా వచ్చిన ఏడు ప్రశ్నలకు అభ్యర్థులందరికీ ఏడు మార్కులు కలపాలని, ఈవెంట్స్ సెలక్షన్ లో ఎత్తును కొలిచేందుకు తీసుకువచ్చిన డిజిటల్ విధానాన్ని రద్దు చేసి పాత మ్యానువల్ పద్ధతుల్లోనే కొనసాగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహమ్మద్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రామకృష్ణ చందు తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలకు అండగా టీఆర్ఎస్ : ఎంపీపీ

ఊరుకొండ : తెలంగాణ రాష్ట్రంలో ఆడపిల్లలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేస్తూ ఆడ పిల్లల కుటుంబాలకు టీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలు స్తుం దని ఎంపీపీ రాధజంగయ్య అన్నారు. సోమవారం ఊరుకొండ మండల కేంద్రం లోని రైతు వేదిక భవనంలో మండ లం లోని 52 మంది లబ్ధిదారులకు 52 చెక్కులను మాజీ మంత్రి వర్యులు, జ డ్చర్ల శాసన సభ్యులు లక్ష్మారెడ్డి స హ కారంతో 52.6 లక్షల విలువ చేసే కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ జాకీర్ అలీ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్ రెడ్డి, జిల్లా కబడ్డీ , కరాటే అసోసియేషన్ జిల్లా చైర్మన్ ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గిరి నాయక్, కో ఆప్షన్ ఖలీమ్ పాషా, సర్పంచులు వీరెడ్డి పర్వత్ రెడ్డి, తలసాని అనిల్ రెడ్డి, సుదర్శన్,అనితనాగోజీ, కొమ్ము రాజయ్య, ఆంజ నేయులు,కవిత మణిపాల్ రెడ్డి, వనజ బాలస్వామి, ఎంపీటీసీలు కలిమిచర్ల గోపాల్ గుప్త, లావణ్యఅమరేష్ రెడ్డి, ఈశ్వరమ్మ ముత్యాలు, ఏఓ శోభారాణి, ఆర్ఐ సతీష్ చంద్ర, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వీరారెడ్డి, ఉపసర్పంచ్ పరశు రాములు, యూత్ వింగ్ మండల అధ్యక్షులు కదిరి శేఖర్ యాదవ్, మండల నాయకులు బచ్చుల కూర రమేష్, శ్రీధర్ రెడ్డి, పులిజాల చంద్రకాంత్, మొండేళ్ల శ్రీశైలం, పోలె నరేష్, శ్రీకాంత్, రవి పాల్గొన్నారు.

వైద్యం అందక మరణిస్తున్న గిరిజనులు

- తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు లావుడియా దేశ్య నాయక్

అచ్చంపేట రూరల్ : అచ్చంపేట నియోజకవర్గంలోని 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తి అయ్యి సంవత్సరం గడుస్తున్న ప్రారంభించక పోవడంతో మారుమూల ప్రాంతాల నుంచి వచ్చే ఆదివాసి బిడ్డలు గిరిజ నులకు వైద్యం అందక ఆసుపత్రి ప్రాంగణంలోనే ప్రాణాలు వదులుతున్నారని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు లావుడియా దేశ్య నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు అచ్చంపేట పట్టణంలోని టీఎన్జీవో భవనంలో మెగావత్ వాల్య నాయక్ అధ్యక్షతన నిర్వహించిన అచ్చంపేట మండలం తెలంగాణ గిరిజన సంఘం ఆరోవ మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ధర్మానాయక్ మరియు జిల్లా అధ్యక్షులు దేశ్య నాయక్‌లు మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గంలో 200 తండాలు, 100 చెంచుపెంటలు ఉన్నాయని అన్నారు. సుదూర ప్రాంతాల నుండి అచ్చంపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే మెరుగైన చికిత్స అందక గిరిజనులు, దళితులు, ఆదివాసి బిడ్డల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని, కాపాడే నాధుడే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలంటే 100 పడకల ఆసుపత్రిని వెంటనే ప్రారంభించాలని, నిపుణులైనటువంటి వైద్యులను నియమించి, ల్యాబ్ లో పరికరాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో అచ్చంపేట నియోజకవర్గానికి అమ్రాబాద్ మండలం ప్రసవం కోసం వచ్చిన మహిళకు వైద్యం అందక తల్లి, బిడ్డ ప్రాణాలు గాల్లో కలిసిపోయాయని, దీనికి కారణం ప్రభుత్వమేనని ఆరోపించారు. అచ్చంపేట నియోజకవర్గ స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేకమైన దృష్టి పెట్టి ఆసుపత్రిని వెంటనే ప్రారంభించి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డిమాండ్ చేశారు. అచ్చంపేట నియోజకవర్గానికి ఆనుకొని అటవీ విస్తారంగా ఉన్నందువలన కాగితపు పరిశ్రమలు నెలకొల్పి ఈ ప్రాంత గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శంకర్ నాయక్ నాయకులు హరీష్, నాయక్ ,మల్లేష్ నాయక్, మోహన్, దేవుల్లి, పర్వతాలు చంపి హాసిలి గిరిజనులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటినీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మెగావత్ వాల్య నాయక్, ఉపాధ్యక్షులుగా మల్లేష్ దేవుని, రవి, రమేష్, మంత్రియా ప్రధాన కార్యదర్శిగా హరీష్ నాయక్, సహాయ కార్యదర్శి ముకేశ్ శత్రువు, తారాసింగ్ వస్య, హేమ్ల, కమిటీ సభ్యులుగా హాథిరాం, సేవియా, మోహన్, శంకర్, హరి, మల్య, బుజ్జి, శివ, మహేష్, పద్మ పింప్లీ, పి. శివలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

పాఠశాల తనిఖీ

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

పేట మండల పరిధిలోని జాజాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను డిఈఓ గోవిందరాజులు ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ 10వ తరగతిలో నూటికి నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. విద్యార్థులతో డీఈవో కొన్ని సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలను అడిగి సమాధానం రాబట్టారు. మధ్యాహ్న భోజన పథకం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, బిజీ కనకప్ప, హెచ్ భాను ప్రకాష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు ఘన సన్మానం

నవ తెలంగాణ - కొత్తకోట

జన విజ్ఞాన వేదిక తెలంగాణ జిల్లా కమిటీ వనపర్తి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సునందిని సోమవారం కొత్తకోట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ అధ్యక్షుడు దేవని ప్రవీణ్ కుమార్ శాలువతో ఘనంగా సన్మానించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేయడం దానికి ప్రథమ ప్రిన్సిపాల్ గా ఆమె చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ అభినందిస్తూ ప్రభుత్వ వైద్య కళాశాల రాష్ట్రంలోని ఒక గొప్ప వైద్య కళాశాల గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్, ప్రధాన కార్యదర్శి బి. నరేందర్ , రామన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేద్దాం.

నవతెలంగాణ -అచ్చంపేట

ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేద్దాం అని బహుజన ఉపాధ్యాయ సంఘం (బిటిఏ) రాష్ట్ర కార్యదర్శి సిద్ధార్థ్ మహదేవ్ పిలుపునిచ్చారు. సోమవారం ఉప్పునుంతల మండల వనరుల కేంద్రంలో భారత దేశ మొట్టమొదటి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 192వ జయంతి సందర్భంగా వారికి పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ఫాతిమా షేక్ మహిళలకు, దళితులకు, వెనుకబడిన తరగతులు, పేదలకు విద్యను అందించడానికి , సావిత్రి భాయి పూలే దంపతులతో కలిసి కృషి చేశాని వారి సేవలను కొనియాడారు. మహనీయుల స్ఫూర్తితో అనంతరం బహుజన ఉపాధ్యాయ సంఘం బిటిఏ క్యాలెండర్ 2023 ను అచ్చంపేట, బల్మూర్, ఉప్పునుంతల మండలాల విద్యాశాఖాధికారి రామారావు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిటిఏ జిల్లా ఉపాధ్యక్షులు గాజుల వెంకటేష్, బిటిఏ నాయకులు కరుణాకర్, శ్రీనివాసులు, రవిందర్, భీముడు, ప్రవీణ్, భూపతి కుమార్, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

'గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం '

నవ తెలంగాణ ఊట్కూర్

గ్రామ అభివృద్ధి తమ లక్ష్యమని వీటి కోసం తన వంతు కృషి చేయడం జరుగుతుందని మల్లేపల్లి గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ అన్నారు సోమవారం మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామంలోని హనుమాన్ దేవాలయం దగ్గర ఏర్పాటుచేసిన ఐమాక్స్ లైట్లు ఆమె ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

పేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్లు తెలంగాణ క్రీడా ప్రాంగణంలో గ్రామపంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ పెద్దలు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఒత్తిడిని తగ్గించి ఆరోగ్యవంతంగా ఉండేలా చేస్తాయని అన్నారు విద్యార్థులు యువతీ యువకులు అందరూ క్రీడలలో పాల్గొనాలని పిలుపునిచ్చారు కార్యక్రమాలలో పలు గ్రామపంచాయతీ కార్యదర్శులు చాణక్య రెడ్డి, రామచందర్, రామాంజనేయులు శ్రీకాంత్, ప్రజా ప్రతినిధులు అనసూయ, శ్రీనివాస్, బి. రాము, రామదాసు నాయక్, నర్సింలు, వెంకటేష్, సి. మల్లేష్, ప్రవీణ్, రెహమాన్, ఉపాధ్యాయులు రమణ, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

గర్భిణీ స్త్రీకి రక్తదానం

నవ తెలంగాణ -ఊట్కూర్

మండల కేంద్రమైన ఉట్కూర్ కు చెందిన గర్భిణీ స్త్రీకి రక్తదానం అవసరం ఉందని డాక్టర్లు తెలియజేయగా గర్భిణీ కుటుంబ సభ్యులు శక్తి ఫౌండేషన్ సంప్రదించగా ఉట్కూర్ గ్రామానికి చెందిన శక్తి ఫౌండేషన్ సభ్యుడు మొట్కూర్ సంతోష్ రెడ్డి స్పందించి స్వచ్ఛందంగా నారాయణపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేయడం జరిగిందన్నారు రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి అని ఆయన సూచించారు

మధ్యాహ్నం భోజనం పరిశీలన



నవతెలంగాణ ఉండవల్లి.

ప్రభుత్వ పాఠశాలలోని మధ్యాహ్నం భోజనాలు నాణ్యతంగా రుచికరంగా ఉండాలని మానిటరింగ్ అధికారులు పర్యవేక్షణ చేశారు. సోమవారం మండల పరిధిలోని జెడ్పి ఉన్నత పాఠశాల తక్కశిలను సందర్శించి మధ్యాహ్నం భోజనాలను తనిఖీ చేశారు భోజనాలు రుచికరంగా ఉండడంతో మండల విద్యాధికారి శివప్రసాద్ మానిటరింగ్ అధికారులు సంతృప్తిని వ్యక్తపరిచారు. అనంతరం మండలంలోని బైరాపురం పాఠశాల సందర్శించి అక్కడ విద్యార్థుల యొక్క విద్య బోధనలను పరిశీలించారు. ఐదవ తరగతి విద్యార్థులను చదివించారు. విద్యార్థుల్లో చదువును పరిశీలించి మానిటరింగ్ అధికారులు పలు సూచనలు సలహాలు అందజేశారు ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాములు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

18 నుంచి కంటి వెలుగు కార్యక్రమం : ఎంపీపీ

ఉండవల్లి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు రెండవ కార్యక్రమం నెల 18 నుంచి నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి అన్నారు. మానవపాడు మండల పరిషత్ కార్యాలయంలో వైద్య సిబ్బంది మండల స్థాయి స్థానిక అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. అంధత్వంతో బాధపడుతున్న లబ్ధిదారులకు కంటి వెలుగు చికిత్సలు తీసుకొని చూపులు పొందాలని వారు ఆశ భవాని వ్యక్తపరిచారు. వందరోజుల ప్రోగ్రాం అని ప్రతి గ్రామాన్ని సందర్శించి పరీక్షలు అనంతరం ఉచిత మందులు అద్దాలు ఇవ్వడం జరుగుతుందని వీటిని సద్విని చేసుకోవాలని వారు కోరారు. వైద్యులు రిస్విని తండ్రి మాట్లాడుతూ. పంచాయతీ పరిధిలో టీం సహాయం తో కార్యక్రమం నడుస్తుందని ప్రతి ఒక్కరూ కంటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు కంటి వెలుగు రెండో భాగంలో పాలు పంచుకోవాలని వారి కోరారు. వైద్యుల సలహాలు సూచనలు పాటించి ఈ కార్యక్రమాన్ని అందత్వం నుండి విముక్తి పొందాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణారావు డిప్యూటీ తహసీల్దార్ కార్యదర్శులు ఏఎన్ఎంలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్ లోని జడ్పిహెచ్ఎస్ బాలికల. జిపిఎస్ పాఠశాలకు సోమవారం ఎంపీడీవో కాళప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పీఎం శ్రీ అప్లికేషన్లను పరిశీలించారు. ఉపాధ్యాయుల బృందంతో విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యన భోజనని పరిశీలించి మెనూ ప్రకారం వండించాలని నిర్వాహకులకు ఉపాధ్యాయుల బృందానికి సూచించారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులతో ఎంపీడీవో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయుల బృందం ఎం ఆర్ సి కార్యాలయం సిబ్బంది అస్మత్ తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా కోడి పిల్లల పంపిణీ

ఊట్కూర్ : మండల కేంద్రమైన ఊట్కూర్ లో జోగినీలకు ఉచితంగా దాదాపు 3000 గిరి రాజా కోడి పిల్లలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి మేరీ రాజు (ది వి ఏ హెచ్ ఓ) శ్రీనివాస్ కుమార్ ఓ ఎంఐఎఫ్ జిల్లా స్టాఫ్ హ జమ్మ నర్సింలు అనిత సత్యమ్మ రజిని నారాయణ మాధవి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

తండ్రి చేతిలో తనయుడు హతం

తాడూర్ : తండ్రి చేతిలో తనయుడు హత్య చేసిన సంఘటన తాడూరు మండల పరిధిలోని ఇంద్రకల్ గ్రామంలో సోమవారం చోటుచేసు కున్నది. ఎస్సై శ్రీనివాసులు వివరాల ప్రకారం ఇంద్రకళ గ్రామంలో శ్రీకాంత్ రెడ్డి తండ్రి నరసింహ రెడ్డి. ముగ్గురు కుమారులు పెద్ద కుమారుడు శ్రీకాంత్ రెడ్డి తాగుడుకు బానిసై తండ్రి నరసింహారెడ్డి తో గొడవ జరిగింది నరసింహారెడ్డి కొడుకును కొట్టి చంపడం జరిగింది అనంతరం ఇంటి ముందు గడ్డిలో వేసి నిప్పంటించడం మతుడితండ్రి నరసింహారెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించాలి

నవతెలంగణ - ధరూర్

ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ జిల్లా అధికారులకు ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశం హాలు నందు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి సమస్యల పై పిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి ద్వారా ధరణి 52 , ఆసరా పెన్షన్ 8 , ఆలంపూర్ మండలం క్యాతుర్ గ్రామానికి సంబంధించి డబుల్ బెడ్ రూమ్ లు కావాలని 4దరకాస్తులు, మొత్తం 64 పిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన భూ సమస్యలు , ఆసరా పెన్షన్ లకు సంబంధించిన పిర్యాదులు అన్నింటిని సంబంధిత శాఖలకు పంపించి , వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా చర్యలు చేపడతామని పిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అర్డిఓ రాములు , ఎ.ఓ యాదగిరి , జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





నారాయణపేట : నారాయణపేట కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ఫిర్యాదులను కలెక్టర్ స్వీకరించి వారి యొక్క సమస్యలకు చట్ట ప్రకారంగా పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాదుదారులతో నేరుగా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను చట్ట ప్రకారంగా పరిష్కరిస్తామని తెలిపారు సీవిల్ ఫిర్యాదులను కోర్ట్ ద్వారా పరిష్కరించుకోవాలని కలెక్టర్ సూచించారు. అత్యవసర సమయాలలో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన పోలీస్ ప్రజావాణికి వివిధ గ్రామాల నుండి 7 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు తెలిపారు. వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ నేరుగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని వారి సమస్యలు చట్టప్రకారంగా పరిశీలిస్తామని తెలిపారు. భూములకు సంబంధించిన కేసులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ఎస్పీ సూచించారు. వివిధ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన కేసులను ఆయా పోలీసు అధికారులతో చరవాణి ద్వారా మాట్లాడి ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని సూచించారు. అత్యవసర సమయంలో డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలి : ఎస్ఐ

నవతెలంగాణ- ధరూర్

మండల కేంద్రంలో వాలీబాల్,100 మీ..పరుగు పందెం పోటీలు. స్వామి వివేకానంద స్వామి జయంతి పురస్కరించుకొని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రంజన్ రతన్ కుమార్ ఆదేశాల మేరకు జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ధరూర్ మండల ఎస్ఐ కర్నె శేఖర్ రెడ్డి అధ్వర్యంలో ధరూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో వాలీబాల్,100 మీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు.. వాలీబాల్ పోటీలలో మొదటి బహుమతి అల్వాలపాడ్ గ్రామానికి చెందిన యువకులు, రెండవ బహుమతి ధరూర్ టీం..పరుగు పందెంలో ధరూర్ గ్రామం మొదటి బహుమతి.. రెండవ బహుమతి అల్వాలపాడ్ గ్రామం లకు ధరూర్ ఎస్ఐ కర్నె శేఖర్ రెడ్డి బహుమతులు అందజేసినారు....ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ యువకులు ఆటలతో పాటు విద్యలో నైపుణ్యం కలిగి భవిష్యత్తు లో మీ మండలానికి, గ్రామానికి మంచి గుర్తింపు తీసుకురావాలని సూచించారు... యువజన దినోత్సవ సందర్భంగా మండల పరిధిలో క్రీడా పోటీలు నిర్వహించేందుకు కృషి చేసిన క్రీడాకారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది. క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు..

'విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి'

నవతెలంగాణ -ధరూర్

ధరూర్ మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో 270 మంది విద్యార్థులకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నోట్ బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు ముఖ్య అతిథిగా పాల్గొని గ్రామ కమిటీ నాయకులతో కలిసి విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవింద్ మాట్లాడుతూ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి, విద్యార్థినుల విద్యాభివృద్ధికి పూర్తిగా సహకరిస్తామని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీ నాయకుల సహకారంతో పాఠశాల విద్యార్థులకు నోట్ బుక్స్ మరియు పెన్నులను పంపిణీ చేయడం జరిగిందని విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి మంచిగా చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని అన్నారు. భవిష్యత్తులో విద్యార్థులకు నడిగడ్డ హక్కుల పోరాట సమితి అండగా ఉంటూ సామాజిక సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు రామిరెడ్డి, నడిగడ్డ హక్కుల పోరాట సమితి ధరూర్ మండల ప్రధాన కార్యదర్శి రాము, గ్రామ గౌరవ అధ్యక్షులు ఎల్లప్ప,అధ్యక్షులు గుడిసె శివన్న, కోశాధికారి రాము, నాగేష్, నాయకులు మహా లింగప్ప, శివన్న,గోపాల్,ప్యాట్ల రాములు, లక్ష్మన్, మల్లేష్,సూరి, దేవన్న,వెంకటన్న ,చిన్నా తదితరులు పాల్గొన్నారు.

టిఎంఎల్ ను పకడ్బందీగా అమలుపరచాలి

నవ తెలంగాణ -సర్వ

టిఎంఎల్‌ను పకడ్బందీగా అమలుపరిచి, విద్యార్థుల కనీస సామర్థ్యాలను మెరుగుపరిచే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆర్ జె డి విజయలక్ష్మి సూచించారు.సోమవారం నర్వ మండల పరిధిలోని పెద్ద కడుమూర్ ప్రాథమిక పాఠశాలను, రాయికోడు ప్రాథమిక పాఠశాలలతో పాటు కేజీబీవీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి టీ ఎం ఎల్ అమలు తీరును ఉపాధ్యాయులను అడిగి తెలుసు కున్నారు.విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

.మెనూ ప్రకారం విద్యా ర్థులకు అన్యమైన భోజనాలను అందించా లన్నారు. అదేవిధంగా మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా ఆయా పాఠశాల లో ప్రారంభించిన పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తిచేసి అందివ్వాలని ఆదేశించారు. పనులలో నిర్లక్ష్యం జరిగితే సహించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఈవో గోవిందరాజులు,ఏ ఎం ఓ విద్యాసాగర్, నోడల్ ఆఫీసర్ శ్రీనివాసులు, హెచ్ఎంలు రాజేష్, నర్సింలు, మన్నెమ్మ, సి అర్ పి లు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం: ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ- నారాయణపేట టౌన్

ఎస్సై కానిస్టేబుల్స్ ఈవెంట్స్ తప్పులను సరిదిద్దాలని అభ్యర్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ చలో ప్రగతి వారిని ముట్టడికి వెళ్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్ ను సోమవారం దామరగిద్ద పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో విప్లవాలను ఆపలేరని అన్నారు. సమస్యలు పరిష్కారం చేయడం చేతగాని ప్రభుత్వం పోరాడే వారిని అరెస్ట్ చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామని అన్నారు. హైకోర్టు తీర్పు మేరకు ఏడు మార్కులు కలపాలని పాత పద్ధతిలో ఈవెంట్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

నారాయణపేట టౌన్ : తెలంగాణ రాష్ట్రంలోని పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ అవకతల వలన ఇబ్బంది పడుతున్న పోలీస్ రిక్రూట్మెంట్ అభ్యర్థుల సమస్యల పరిష్కారం కోసం జరిగే ప్రగతి భవన్ ముట్టడి కి వెళుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను పోలీసులు సోమవారం ముందస్తుగా అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించడం దారుణమని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని విద్యార్థి నాయకులు అన్నారు. అరెస్టు అయిన వారిలో ఎస్ఎఫ్ఐ నాయకులు శశికిరణ్, నరేష్, పవన్ కుమార్, వెంకటేష్, శ్రీనివాస్ తదితరులుఉన్నారు



రసబసగా 'సర్వసభ్య సమావేశం '



- పంచాయతీ పాలన అస్తవ్యస్తం
- కరెంటు కోతలపై అధికారులను నిలదీసిన ప్రజాప్రతినిధులు
- 9 నెలలుగా బిల్లులు అందడం లేదని సర్పంచ్ లు ఎంపీటీసీలు కింద కూర్చోని నిరసన
- అధికారులు కాంగ్రెస్ నేతలపై వివక్ష కొనసాగిస్తున్నారని ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయింపు

నవతెలంగాణ -ఉప్పునుంతల

పంచాయతీ పాలన అస్తవ్యస్తంగా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ పాలపై వివక్ష కొనసాగిస్తుందని 9 నెలలుగా సర్పంచులకు బిల్లులు రావడంలేదని ఉప్పునుంతల మండలంలో ఎంపీపీ తిప్పర్తి అరుణ అధ్యక్షతన కొనసాగిన సర్వసభ్య సమావేశంలో వారు ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామపంచాయతీ వర్కర్స్, ట్రాక్టర్ ఈఎంఐ, ఈజీఎస్ ద్వారా నిర్వహిస్తున్న నర్సరీల నిర్వహణ ఖర్చులు,15 ఫైనాన్స్ నిధులు రాక తొమ్మిది నెలలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు సమావేశంలో అధికారులను ప్రశ్నించి సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు లక్ష్మీనారాయణ మల్లారెడ్డి కట్ట సరిత రెడ్డి ఊర్మిళ, కళావతి ఎంపీటీసీలు రంగారెడ్డి, మల్లయ్య, అనురాధ మీటింగ్ హాల్లో బైఠాయిచారు.దాంతో సమావేశాలు అంతా తీవ్ర గందరగోళంగా మారింది. బీఆర్ఎస్ నేతలు జడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ సతుభూపాల్ రావు లు సమస్యలను సానుకూలంగా మాట్లాడుకొని పరిష్కరించుకుందామని పలుమార్లు కాంగ్రెస్ నేతలను బతిమాలారు. సుమారు అరగంటసేపు బహా బహిగ వాదోపవాదనలు అనంతరం మీటింగ్ హాల్ నుంచి లేచి బయటకు వెళ్లి కొద్దిసేపటికి కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు ఎంపీడీవో కార్యాలయం ముందు బైఠాయించి 9 నెలల పెండింగ్ బిల్లులు చెల్లించాలని నినాదాలు కొనసాగించారు. కొద్దిసేపటికి మీటింగ్ హాల్ నుంచి ఎంపీడీవో లక్ష్మణరావు బయటికి వచ్చి వాళ్ల ప్రధాన డిమాండ్స్ నెరవేర్చే దిశగా ప్రయత్నిస్తుండగా వారు అధికారులు కూడా సర్పంచులు ఎంపిటిసిలపై వివక్ష కొనసాగిస్తున్నారని దీంతో సర్పంచులు ఆత్మహత్యలే శరణ్యమని వారు గట్టిగా ప్రశ్నించారు. సుమారు కోటి రూపాయల నిధులు విడుదల అయ్యాయని నాలుగైదు రోజుల్లో జీపి అకౌంట్లలో జమ అవుతాయని ఎంపీడీవో తెలిపారు. ప్రతి జనరల్ బాడీ సమావేశంలో అధికారులు బూటకపు మాటలు చెప్పడం అలవాటుగా మారిందని వారు అన్నారు. వీలైనంత త్వరలో జీపి అకౌంట్లో నిధులు జామ చేస్తేనే పంచాయతీ పాలన కొనసాగుతుందని వారు తెలిపారు. సొంత నిధులతో ఎన్ని రోజులు నెట్టుకు వస్తామని వారు ప్రశ్నించారు. నెలలు నెలలుగా పెండింగ్ బిల్లులు ఉంటే అభివృద్ధి ఎలా కొనసాగుతుందని వారు ప్రశ్నించారు. అనంతరము తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఎంపీపీ అరుణ, జడ్పిటిసి అనంత ప్రతాపరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, పిఎసిఎస్ చైర్మన్ సత్తు భూపాల్ రావు,అచ్చంపేట మార్కెట్ చైర్మెన్ బాలుస అరుణ, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో బ్రిలియంట్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ -కల్వకుర్తి

ఇటీవల జడ్చర్ల పట్టణంలో జరిగిన సౌత్ ఇండియా నేషనల్ ఛాంపియన్షిప్ కరాటే పోటీలలో కల్వకుర్తి పట్టణానికి చెందిన బ్రిలియంట్ విద్యాసంస్థల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. 9వ తరగతి కి చెందిన సాకేత్, సాయికిరణ్, సాయి సిరి లు సీనియర్ విభాగాల్లో గోల్డ్ మెడల్స్ సాధించాలని పాఠశాల ప్రిన్సిపల్ రేణుధర్ సోమవారం ఒక ప్రకంలో తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం ఘనంగా సన్మానించారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాయి మరిన్ని పథకాలు సాధించాలని కోరారు.

జిల్లా స్థాయిలో విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ ఊట్కూర్

సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల ఫోరం గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్టులో మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన విద్యార్థులు శిరీష,కవిత జిల్లా ప్రథమ, ద్వితీయ బహుమతులను కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం ఎంతో అభినందనీయమని మండల విద్యాధికారి వెంకటయ్య, చిన్నపొర్ల సర్పంచ్ మాలిపటేల్ రవీందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్నపొర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థుల అభినందన సమావేశం నిర్వహించారు సమావేశానికి ఉద్దేశించి వారు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వరుసగా చిన్నపొర్ల పాఠశాల విద్యార్థులు జిల్లా ప్రథమ స్థానం పొందడం ఎంతో ఆదర్శనీయమని కొనియాడారు. ఇలాంటి పోటీ తత్వాన్ని మిగతా విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించారు గ్రామానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు పదవ తరగతి పరీక్షలు సమీపంలో ఉండడంతో విద్యార్థులు మంచిగా చదివి పదికి 10. శాతం తీసుకురావాలని వారు సూచించారుఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ తో పాటు, వార్డ్ సభ్యులు సంజప్ప, శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ ఉపాధ్యాయ బృందం నరసింహ, రాయల్ హన్నా, భాస్కర్, విజయ్ కుమార్, సవంత, లక్ష్మణ్‌పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.



నవ తెలంగాణ- కొల్లాపూర్ రూరల్

అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు. బి శివ వర్మ డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపా ధ్యక్షులు. ఎస్సై కానిస్టేబుల్ సమస్యలను పరిష్కరించాలని చలో ప్రగతి భవన్ ముట్టడి పెడితే ముందస్తుగా అరెస్టు చేయడానికి సిగ్గుచేటనే వారి సందర్భంగా అన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం అరెస్టులు చేసి నిర్బంధించడం ద్వారా ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. ఈరోజు ఉదయం నుండి ప్రగతి భవన్ ముట్టడికి వెళ్ళకుండా రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడికక్కడ అరెస్టు చేయడం సరికాదన్నారు. ఈరోజు కొల్లాపూర్ లో ఉదయం ఐదు గంటల సమయంలో డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి శివ వర్మ మండల అధ్యక్షుడు మహమూద్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామకృష్ణ జిల్లా నాయకులు చందు లను అరెస్టు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చినట్టు తీర్పును అమలు చేయకుండా పోలీసులు నియామకాలను తప్పులతరకక నిర్వహించి అభ్యర్థుల జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పాత పద్ధతిలో కొనసాగించి కోర్టు తీర్పును అమలు చేయాలని వారు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అరెస్టులను వారి సందర్భంగా ఖండించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించే దిశగా ఆలోచించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని ఏడలా ఎక్కడికి అక్కడ ప్రభుత్వ ప్రజా ప్రతినిధులను అడ్డుకొని తీరుతామని వారు సందర్భంగా హెచ్చరించారు.

నాసిరకంగా గద్వాల బస్టాండ్ నిర్మాణం : సీపీఐ

నవతెలంగాణ- ధరూర్

కొత్తగా నిర్మాణం చేస్తున్న గద్వాల బస్టాండ్ ను నాసిరకంగా నిర్మాణ పనులు చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు పేర్కొన్నారు.సోమవారం బస్టాండ్ నిర్మాణ పనులను మరియు ఆ స్థలాన్ని పరిశీలించగా అనేక నాసిరకం పనులు సాగుతున్నట్లు తెలిపారు. సిమెంట్ అతి తక్కువగా ఇసుక ఎక్కువగా వేసి గోడల నిర్మాణం చేస్తున్నారని తెలిపారు.పగిలినటువంటి ఇటుక నల్లని ఇటుక అలాగే ఎక్కువ నాణ్యమైన ప్రమాణలను పాటించలేదని తెలిపారు. చాలామంది సూచనల మేరకు నేడు బస్టాండ్ ను సందర్శించగా అక్కడి వారు లోపలికి రాకూడదు పరిశీలించారాదంటూ ఫోటోలు కూడా తీయకూడదని అక్షేపించడమంటే ఎంత లోప భూ ఇష్టంగా పనులు జరుగుతున్నాయో అర్థమౌతుందన్నారు. ఇంత అధ్వానంగా పనులు జరుగుతున్నఅధికారులందుకు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారో అనుమానాలు వస్తుందన్నారు. ఇది సంపదతో ప్రజలకు ఉపయోగపడే పబ్లిక్ ప్రాపర్టీ నిర్మాణం దీనిపై నా అధికారులు స్పందించకుంటే ఫీర్యాదు చేస్తామని తెలిపారు. అధికారులు ఏమిచేస్తున్నారని ప్రశ్నించ్చారు.

నగర యువజన కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ కొత్తకోట

కొత్తకోట పట్టణ నగర యువజన కమిటీని సోమవారం సగర కమిటీ సభ్యుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. స్థానిక సగర యువజన భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా సురేష్ సాగర్, ప్రధాన కార్యదర్శిగా వినోద్ సాగర్, ఉపాధ్యక్షులుగా నరేందర్ సాగర్, రమేష్ సాగర్, రాజు సాగర్, కోశాధికారిగా కురుమూర్తి సాగర్, సహాయ కార్యదర్శులు విజయ్ సాగర్, రాజు సాగర్, యాదయ్య సాగర్, కృష్ణయ్య సాగర్, గౌరవ అధ్యక్షుడు విజయ భాస్కర్ సాగర్, గౌరవ సలహాదారులు శ్రీనివాసులు సాగర్, చంద్రశేఖర్ సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.